APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 51 | జూలై 12 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## 10.14 సెకన్లలో 100 మీటర్లు.. విదేశీ గడ్డపై భారత స్ప్రింటర్ అరుదైన రికార్డు

భారత స్ప్రింటింగ్ సంచలనం అనిమేశ్ కుజుర్ మరో అరుదైన ఘనత సాధించాడు. ఫ్రమా ఫాస్ట్ అర్ఫ్-ఫాస్ట్ లెగ్స్ 2026 అథ్లెటిక్స్ మీట్‌లో పురుషుల 100 మీటర్ల ఫైనల్ పోరులో 10.14 సెకన్లలోనే రేసు పూర్తి చేశాడు. ఈ ప్రదర్శనతో విదేశీ గడ్డపై అత్యంత వేగంగా 100 మీటర్ల రేసును పూర్తి చేసిన భారత అథ్లెట్‌గా అనిమేశ్ చరిత్ర సృష్టించాడు. అయితే ఇది అనిమేశ్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కూడా కావడం విశేషం. భారత 100 మీటర్ల చరిత్రలో గురిందర్‌వీర్ సింగ్ (10.09 సెకన్లు) తర్వాత రెండో అత్యుత్తమ టైమ్ ఇదే. ఫైనల్‌కు ముందు జరిగిన హీట్‌లోనే 10.19 సెకన్లతో తొలి స్థానంలో నిలిచిన అనిమేశ్.. ఫైనల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేశాడు. 10.14 సెకన్ల టైమ్‌లో రేసు పూర్తి చేసి.. గతంలో తన పేరిట ఉన్న 10.15 సెకన్ల వ్యక్తిగత రికార్డును మరో 0.01 సెకనుతో అధిగమించాడు. ఇప్పటికే 200 మీటర్ల జాతీయ రికార్డు (20.32 సెకన్లు) కలిగిన అనిమేశ్.. ఇప్పుడు భారత 100 మీటర్ల చరిత్రలో నమోదైన ఐదు అత్యుత్తమ టైమ్‌లలో మూడింటిని తన ఖాతాలో వేసుకోవడం విశేషం.

## ఇరాన్‌పై వెయ్యి మిస్సైళ్లతో దాడి: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యాయత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం కురిపిస్తానని వార్నింగ్ ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు 'నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు. అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు.

# మోడీ తరువాతనే బాబు కూడా...లిస్ట్ పెరుగుతోంది !

కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలకు రెండేళ్ళ పాలన పూర్తి అయిపోయింది. దీంతో ఒక విధంగా చెప్పాలీ అంటే ఒక కీలక దశకు ప్రభుత్వాలు చేరుకున్నాయి. మరో రెండేళ్ళు మాత్రమే సమయం ఉంది. ఆ చివరి ఏడాది ఎన్నికలకు వదిలేస్తే ఏమి చేసినా ఏమి చెప్పినా ఈ కీలక సమయమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అతి ముఖ్యంగా మారుతోంది. దాంతో ఏపీలో కేంద్రంలో కూడా ప్రభుత్వాల పనితీరు గీటు రాయిగా మారనుంది. గతం ఎలా ఉన్నా ఇపుడు విపక్షాలు కూడా జోరు పెంచడంతో ధీటుగా ప్రభుత్వం నుంచి వాయిస్ ఉండాలి. అదే సమయంలో తమ శాఖలలో పనితీరు కూడా జోరు పెంచాలి. ప్రజలకు ఫలితాలు అందాల్సిన సందర్భం ఇది. దాంతో కేంద్రంలో మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణకు కేంద్ర పెద్దలు రంగం సిద్ధం చేస్తున్నారు అని అంటున్నారు. గత కొంత కాలంగా దీని మీద చర్చ అయితే సాగుతోంది. అలాగే ఏపీ విషయంలో కూడా మంత్రివర్గంలో మార్పులు చేర్పులు ఉంటాయని ప్రచారం ఉంది. మోడీ మొదట కదిలేస్తేనే : ఇక ఎక్కడ ముందు ఎక్కడ తరువాత అంటే మోడీయే ముందు అని అంటున్నారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వంలో మార్పులు చేర్పులు ఏపీకి సంబంధించి దక్కే అవకాశాలు సామాజిక రాజకీయ ప్రాంతీయ సమీకరణలు ఇవన్నీ చూసుకుని బీజేపీ వేసుకోవడానికి ఉపయోగపడుతుందని అంటున్నారు. కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో ఈసారి ఏపీ నుంచి ఒకటి రెండు అదనపు బెర్తులకు చాన్స్ ఉంటుందని అంటున్నారు. అలాగే ప్రమోషన్స్ ఉంటాయని శాఖల మార్పుతో ఏపీకి మేలు జరుగుతుందని భావిస్తున్నారు. ఏపీలో చూస్తే ఉత్తరాంధ్రా కోస్తా రాయలసీమ వంటి మూడు రీజియన్లు ఉన్నాయి. వీటిలో కేంద్ర మంత్రి వర్గంలో ఎవరికి అవకాశం దక్కింది అన్నది చూసుకుని మరీ ఏపీలో మంత్రి వర్గ విస్తరణ ఉండొచ్చు అని అంటున్నారు. మరో వైపు చూస్తే రాయలసీమకు ఈసారి ప్రాధాన్యత కేంద్ర మంత్రి వర్గంలో ఉండొచ్చు అని అంటున్నారు. యూపీయే ప్రభుత్వం హయాంలో సీమ నుంచి కేంద్ర మంత్రులు ఉండేవారు. టీడీపీ కూటమి వచ్చాక 2024లో కేంద్ర మంత్రి పదవులలో ఉత్తరాంధ్రా గోదావరి కోస్తా వారికే చాన్స్ లభించింది. రాయలసీమకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. అలాగే మహిళా కోటా కూడా భర్తీ కాలేదు. దాంతో పాటు ఒకటి రెండు బలమైన సామాజిక వర్గాలకు కూడా చోటు దక్కలేదని అంటున్నారు. ఈసారి ఆ లోటు భర్తీ అవుతుందని చెబుతున్నారు. అయితే కేంద్ర



మంత్రివర్గ విస్తరణ సెప్టెంబర్ లో ఉంటుందని చెబుతున్నారు. అంటే మరో రెండు నెలల పాటు వాయిదా పడింది అని అంటున్నారు. ఈ క్రమంలో ఏపీలో మంత్రివర్గంలో మార్పు చేర్పులు అక్టోబర్ లో జరగవచ్చు అని అంటున్నారు. ముందు అనుకున్న దాని ప్రకారం చూస్తే జూలైలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటే ఏపీలో ఆగస్టులో ఉంటుందని భావించారు. కానీ ఇపుడు వాయిదా పడినట్లే అని ప్రచారం సాగుతోంది. అయితే ఈ వాయిదా వల్ల ఆశావహులు అక్కడా ఇక్కడా కూడా బాగానే పెరుగుతారని అంటున్నారు. ఏపీలో కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో పాటుగా ఎంపీలు 21 మంది ఉన్నారు. ఇలా చాలా ఎక్కువ మంది గెలవడం అందులో అత్యధికులు కేబినెట్ బెర్తుల మీద ఆశలు పెట్టుకోవడంతో ఈసారి మార్పులు చేర్పులు ఎక్కడ ఎవరు చేసినా కత్తి మీద సాముగానే ఉ ంటుందని అంటున్నారు. చూడాలి మరి అమాత్య కిరీటం అందుకునే అదృష్టవంతులు ఎవరో.

# భుజం గాయానికి ఆపరేషన్

## పవన్ కళ్యాణ్ కు 3 గంటల సర్జరీ



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు ముంబైలో విజయవంతంగా సర్జరీ పూర్తయింది. గత కొంతకాలంగా ఆయన రెండు భుజాల రొటేటర్ కఫ్ గాయాలతో తీవ్రంగా బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు శనివారం ఉదయం ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. రెండు భుజాలకు ఒకేసారి ఆపరేషన్ చేయడం వల్ల వచ్చే నొప్పితో పాటు ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని భావించిన డాక్టర్లు, ముందుగా కుడి భుజానికి మాత్రమే 3 గంటల పాటు శ్రమించి విజయవంతంగా సర్జరీ పూర్తి చేశారు. 4 చాశ్రీంశీ =ముఁ – పోక్సో కేసు పెట్టారనే కక్ష.. భార్య, ఇద్దరు పిల్లలు సహా ఆరుగురిని హత్య చేసిన ఉన్మాది ముంబైలో విజయవంతంగా సర్జరీ: చాలా రోజులుగా పవన్ కళ్యాణ్‌ను భుజం నొప్పులు వేధిస్తున్నాయి. రాజకీయ యాత్రలు, షూటింగుల వల్ల ఈ సమస్య మరింత ఎక్కువైంది. ఇక దీంతో చెకప్ చేయించుకోగా సర్జరీ తప్పదని డాక్టర్లు తేల్చారు. ఈ క్రమంలోనే ముంబై వెళ్లిన పవన్‌కు నిపుణులైన వైద్య బృందం శనివారం ఉదయం ఆపరేషన్ చేసింది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ శస్త్రచికిత్స సక్సెస్ అయిందని వైద్యులు ప్రకటించారు. మన భుజం ఫ్రీగా కదలడానికి, చేతులు పైకెత్తడానికి సాయపడే కండరాలు, నరాల సముదాయాన్నే రొటేటర్ కఫ్ అంటారు. ఈ భాగంలో గాయాలు కావడం లేదా నరాలు తెగడం లాంటివి జరిగితే చేతిని అస్సలు కదిలించలేం. తీవ్రమైన నొప్పితో పాటు బరువులు ఎత్తడం కూడా కష్టమవుతుంది. ఇక పవన్ కళ్యాణ్‌కు ఈ సమస్య తీవ్రంగా మారడం వల్లే డాక్టర్లు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. శుక్రవారమే పరీక్షలు.. శనివారం ఆపరేషన్: సర్జరీ కోసం ముంబై వెళ్లిన పవన్ కళ్యాణ్‌కు శుక్రవారం రోజంతా అన్ని రకాల మెడికల్ టెస్టులు చేశారు. నివేదికలన్నీ నార్మల్‌గా రావడంతో శనివారం ఉదయం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. కుడి భుజంలో దెబ్బతిన్న భాగాలను వైద్యులు విజయవంతంగా సరిచేశారు. ఇక ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, డాక్టర్ల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారని జనసేన వర్గాలు తెలిపాయి. ఎడమ భుజానికి రెండు నెలల తర్వాత: రెండు భుజాలకు ఒకేసారి ఆపరేషన్ చేస్తే రెండు చేతులూ పని చేయవు. రోజువారీ పనులకు కూడా వేరేవాళ్లపై ఆధారపడాల్సి వస్తుంది. అందుకే నొప్పి తీవ్రతను తగ్గించడానికి డాక్టర్లు ముందుగా కుడి భుజానికే సర్జరీ చేశారు. ఇక ఎడమ భుజానికి మరో రెండు నెలల తర్వాత ఆపరేషన్ చేస్తామని చెప్పారు. అప్పటివరకు పవన్‌కు ప్రత్యేక ఫిజియోథెరపీ ట్రీట్మెంట్ కొనసాగుతుంది. డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సర్జరీ సక్సెస్ కావడంతో జనసైనికులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా విష్ చేస్తున్నారు. డాక్టర్ల సలహా మేరకు ఆయన కొన్ని రోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోనున్నారు. ఆ తర్వాతే మళ్లీ ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ కానున్నారు.

# వియత్నాంలో 15 మంది భారతీయుల మృతి..

## సంతాపం తెలిపిన ప్రధాని మోదీ..




న్యూఢిల్లీ: వియత్నాంలోని ఫు క్వాక్ దీవుల సమీపంలో ఘోర పడవ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 15 మంది భారతీయ పర్యాటకులు మృతిచెందారు. ఈ విషాదకర ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. 'వియత్నాంలోని ఫు క్వాక్ సమీపంలో భారతీయులు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదానికి గురైన విషాద వార్త తెలిసి తీవ్రంగా కలత చెందాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాయి. వియత్నాం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం' అని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ తెలిపారు.

# వియత్నాం బోటు ప్రమాదం..

## సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

అమరావతి : వియత్నాం బోటు ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఏపీకి చెందిన ఇద్దరు చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటన, బాధితులకు అందుతున్న సాయం, పర్యాటకుల ప్రస్తుత పరిస్థితిపై సీఎం అధికారులతో మాట్లాడారు. బాధితులకు అవసరమైన పూర్తి సహాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రం నుంచి మొత్తం 33 మంది వియత్నాం పర్యటనకు వెళ్లారని తెలిపారు. వీరిలో 19 మంది ప్రమాదం జరిగిన బోటులో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోగా, మిగిలిన వారిని రక్షించారని పేర్కొన్నారు. ఒకరు తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విహార యాత్రకు వెళ్లి ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన వారు అంతా సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాలతో బయటపడిన వారిని ఏపీకి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు రాష్ట్ర వాసుల కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయం అందజేయాలని సీఎం అధికారులను అదేశించారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు... వియత్నాం అధికారులతో, అక్కడ భారత ఎంబసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.



# యువత పరిశోధనలు, ఆవిష్కరణలు

## స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలి: గవర్నర్




విశాఖపట్నం : యువత పరిశోధనలు, ఆవిష్కరణలు స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ శనివారం విశాఖపట్నంలో ఏయూ కన్వెన్షన్ హాల్లో జేఎన్టీయూ జీవి ప్రథమ స్నాతకోత్సవం జరిగింది. 2023, 2024, 2025 విద్యా సంవత్సరాలకు చెందిన ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు, ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ నజీర్, వీసీ వీవీ.సుబ్బారావు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీఈఓ మయూర్ పట్నాల, వివిధ యూనివర్శిటీల వీసీలు, రిజిస్ట్రార్లు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకూడదని గవర్నర్ వ్యాఖ్యానించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, రోబోటిక్స్ వంటి సాంకేతికతను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు, విద్యాసంస్థలదే కీలక పాత్ర అని తెలిపారు. జేఎన్టీయూ జేవీ క్యాంపస్‌లో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. క్యాంపస్‌లో జల సంరక్షణ పటిష్ఠంగా అమలు చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడం, క్యాంపస్ అంతటా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా యూనివర్శిటీని 'నెట్ జీరో క్యాంపస్'గా మార్చేందుకు కృషి చేస్తున్నారని కితాబు ఇచ్చారు. సమ్మర్ ఇంటర్న్‌గా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు హాస్టల్ బిల్డింగ్‌ల రిపేర్లు, రినోవేషన్ పనులను స్వయంగా పూర్తి చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలతో కూడిన విద్య అందుతుందని గవర్నర్ నజీర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులకు ఎమిరైట్స్ ఆసక్తి

## సీఎం రేవంత్‌రెడ్డితో కీలక చర్చలు



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్ –38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ వీ=ూ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై సానుకూలంగా ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ స్పందించారు.

# ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం

## రాజ్‌నాథ్ సింగ్




విశాఖపట్నం: భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ సముద్ర భద్రతను మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. మారిటైమ్ విజన్–2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

# వివేకానందుని బోధనలు స్ఫూర్తిదాయకం!

నేడు సమాజ స్థితిగతులు పూర్తిగా మారిపోయాయి. మానవ సంబంధాలకు అస్సలు విలువ లేకుండా పోయింది. మంచిని పూర్తిగా మరచిపోయారు.వంచనకు విలువనిస్తూ విపరీత పోకడలకు పోతున్నారు. అక్క,చెల్లెళ్ళు,అన్నదమ్ములు అనే బంధాలను అణగద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. తల్లిదండ్రులకు తిలోదకాలు ఇస్తున్నారు.ఎవ్వరికీ ఎథిక్స్ అనేవి లేకుండా పోతున్నాయి.డాబుగా,దర్పంగా ఉండటానికే చూస్తున్నారు.డబ్బు సంపాదించడానికి ఎంత నీచమైన పని చేయడానికైనా వెనుకాడడం లేదు. మోసపూరిత మాటలు, అసత్య ప్రలాపనలు చేస్తున్నారు.పాపభీతి అనేది అస్సలు ఉండడం లేదు. ఒక రకంగా సమాజం చాలా భ్రష్టు పట్టిపోయిందనే చెప్పాలి. కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతున్నది.అభిమానాలు, ఆప్యాయతలు, ప్రేమలు ఎక్కడా కానరావడం లేదు. స్వార్థం పెచ్చుపెరిగి ఇంతింతై వటుడింతై అన్నట్లు మహా మేరువుగా ఎదిగి ఊడలు భూమిలో పాతుకుపోయిన చాందంలా నేటి పరిస్థితి నెలకొని ఉంది.ఇప్పటికే ప్రమాదకర అంచుల వెంబడి ప్రయాణిస్తుంది. నేటి సమాజ స్థితి.మనిషి మానసిక స్థితి అస్సలు బావుండడం లేదు. క్రూరత్వం,మూర్ఖత్వం,అహంకారం, పొగరు, అజ్ఞానంతో మనిషి ఆలోచనలు భ్రష్టు పట్టిపోయాయి. ఇటువంటి పరిస్థితులలో ఎవరో వస్తారు, ఏదో చేస్తారు అనే అపోహ నుండి మనకు మనమే బయట పడాలి. గోధుమపిండిని పొలిమేరల్లో చల్లి మహమ్మారి ప్లేగు రోగాన్ని ఊరిలోనికి రాకుండా చేసిన సాయిబాబా కాని, తన రక్తాన్ని చిందించి పాపులను రక్షించిన యేసు లాంటి వారు కాని రారు.మన సమస్యను మనవే పరిష్కరించుకోవాలి.కానీ అది అంత సులభతరం కాదు. ప్రయత్నించాలి కదా! ఇంటింటికో పువ్వు, ఈశ్వరునికో మాల అన్నట్లుగానే మన ఇంటి నుండి ప్రయత్నం ప్రారంభించాలి. రామచంద్ర పురంలో మా నాన్నగారి స్నేహితుడు చిట్టిబాబు,ఉష దంపతులు తమ ఇంటి వద్ద సత్సంగం నిర్వహిస్తూ ఉంటారు. రామకృష్ణ పరమహంస, వివేకానందుడి సూక్తులు బోధిస్తూ, అల్పాహారం అందిస్తూ ఉంటారు.వారి ఇంటి ముందు వివేకానందుడి విగ్రహం ఏర్పాటు చేసి చుట్టూ పూల మొక్కలు పెంచుతూ ఉంటారు.పక్షులకు గింజలు,పండ్లు, మంచినీరు పెడుతూ మంచి ఆహ్లాకరమైన వాతావరణాన్ని నెలకొల్పారు.ఇది చాలా హర్షించదగ్గ విషయమే. వివేకా నందుని బోధనలు చాలా ఉపయుక్తంగా ఉంటాయి. పాలకులు వివేకానందుని జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి. ఉష గారి మాటలు చాలా బావుం టాయి. ఇటువంటి వారిచే స్కూళ్లల్లో ఉపన్యాసాలు ఇప్పించాలి. స్పోర్ట్ పిరియడ్ ఉన్నట్లుగానే మోటివేషన్ పిరియడ్స్ కూడా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో ప్రవేశ పెట్టాలి. మానసిక అశాంతితో, అలజడితో జీవనం సాగిస్తున్న ఈ తరుణంలో వివేకానందుని బోధనలు మనకు ఉపయుక్తంగా ఉంటాయి.10 శాతం మానవత్వం అన్న మనం నిబెట్టుకుందాం. ప్రక్షాళన దిశగా పయనం సాగిద్దాం. మొదటి అడుగు ఎప్పుడూ ఒక్కటే. ఆ అడుగు మన రాజమహేంద్రవరంలో ఎప్పుడో పడింది. రామకృష్ణ మిషన్ ద్వారా అంకురార్పణ జరిగింది.కాని మనవే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాము. వజ్రాన్ని చేజేతులారా వదులుకుంటూ రంగు రాళ్ళకై వెంపర్లాడుతున్నాము. ఇకనుంచైనా మేల్కొని వివేకంతో ఆలోచిస్తూ వివేకానందుని బోధననలను అనుసరిస్తూ ముందుకు సాగుదాం.



– గొర్రెల సత్యవతి, సెల్ : 9492387819

# గాదెలపాలెంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



గోకవరంజూలై 11 జి ఎస్ బి వార్త : గాదెలపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 1,00 పట్టాదారు పాస్ పుస్తకాలను శనివారం తహశీల్దార్ పినిశెట్టి రామకృష్ణ అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. రాజముద్ర కలిగిన ఈ పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పిల్ల అర్జున్ సారధి, జగ్గంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు గల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఆదివాసీ పార్టీ నాయకుడు చవలం విద్యాసాగర్‌ను పరామర్శించిన ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు.



దేవీపట్నం,జూలై 11 జి ఎస్ బి వార్త : ఇటీవల కాలంలో సెల్ఫ్ యాక్సిడెంట్ కారణంగా ఎడమచేతి ఎముక విరగడంతో ఆపరేషన్ చేయించుకున్న భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రచార కార్యదర్శి చవలం విద్యాసాగర్ ను వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకోని పరామర్శించామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం,దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో జరిగిన అఖిలపక్షం సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అలాగే స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు 100 శాతం ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలు చేయాలని లేదంటే (టి.ఏ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి తక్షణమే షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తొలిసారిగా పోలవరం జిల్లా రంపచోడవరంకు ఈ నెల 17 వస్తున్న సందర్భంగా నైన ఆదివాసీ నిరుద్యోగులకు ఎన్నికల ముందు అరకులో 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ పట్టాభద్రులతోనే భర్తీ చేస్తామన్న హామీపై స్పష్టత ఇచ్చి ఆదివాసీ నిరుద్యోగుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే విద్య,వైద్యం,ఉపాధి,మౌలిక రంగాలపై మరియు పోలవరం నిర్వాసితులపై ప్రత్యేక దృష్టి సారించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కారం శ్రీనువాసు దొర, శరభవరం,దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,తెల్లం కామన్న దొర,టి.సత్యనారాయణ.టి.బాలు మొదలైన వారు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూములను కాపాడాలి

**మత్స్యకార సంఘం అధ్యక్షుడు సూరాడ చిన్నారావు ....**





కాకినాడ సిటీ జూలై 11 జి ఎస్ బి వార్త : కాకినాడ అర్బన్ మండలంలోని సూర్యారావుపేట శంతనపురి కాలనీలో సర్వే నంబర్ 370లో ఉన్న 3 ఎకరాల 80 సెంట్ల గ్రామకంఠం భూమిని కొందరు వ్యక్తులు ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని, దీనిని వెంటనే అడ్డుకోవాలని కాకినాడ జిల్లా సమైక్య మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూరాడ చిన్నారావు కోరారు. శనివారం శంతనపురి కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ గ్రామకంఠం భూమి శంతనపురి గ్రామానికి చెందిన నిరుపేద మత్స్యకార కుటుంబాల నివాస అవసరాల కోసం ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమి అని చెప్పారు. అలాంటి భూమిని ఆక్రమించి విక్రయించడం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్ స్పందించి జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవో, తహసీల్దార్‌కు భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ప్రజాప్రతినిధులు స్పందించి ఈ గ్రామకంఠం భూమిలో పేద మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని చిన్నారావు కోరారు. గ్రామకంఠం భూములను కాపాడేందుకు అవసరమైతే న్యాయపోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కాకినాడ జిల్లా బీజేపీ ఇంచార్జ్ ఆకుల శ్రీధర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కంబాల...



గోకవరం జూలై 11 జి ఎస్ బి వార్త : భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా నూతన ఇంచార్జ్ ఆకుల శ్రీధర్‌ని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు శనివారం కాకినాడలో పార్టీ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసత్యదేవుని "తిరుచ్చి" ప్రాకారసేవ.



అన్నవరం,(జి యస్ బి వార్త),జులై - 11 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని తిరుచ్చి ప్రాకార సేవ శనివారం ఉదయం 10 గంటలకు వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు గంగాధరభట్ల శ్రీను శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ ఏఈఓ భాస్కర్ కొబ్బరికాయ కొట్టి మొదలెట్టారు. కార్యక్రమంలో వేధపండితులు చిట్టి శివ, గొల్లపల్లి ఘనాపాటి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలి తిరుపతిలో ఆర్డీవో ప్రత్యేక పూజలు

పెద్దాపురం, జూలై 11, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలంలో ప్రసిద్ధ దేవాలయాల్లో ఒకటైన తొలి తిరుపతి క్షేత్రములో శనివారం పెద్దాపురం ఆర్టీవో కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన ఆర్థివోకు ఆలయ అధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పండితులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం శ్రీ శృంగార వల్లభ స్వామి ని ఆర్డివో దర్శించుకున్నారు. అనంతరం ఈవో వడ్డీ శ్రీనివాసరావు, అర్చకులు ఆర్డీవోను సత్కరించారు. ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు నారాయణ ఆచార్యులు ఆర్డిఓ కృష్ణమూర్తికి వేద ఆశీస్సులు అందించారు. స్వామి ఆలయాన్ని సందర్శించడం ఆనందదాయకమని ఆర్డిఓ కృష్ణమూర్తి తెలిపారు.



# ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పీ



పెద్దాపురం, జూలై 11, జి ఎస్ బి వార్త : ఈనెల 14వ తేదీనుంచి జరగనున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆషాడ మాస ఉత్సవాల ఏర్పాట్లను పెద్దాపురం డిఎస్పీ ఎబిజి తిలక్ శనివారం పరిశీలించారు. మరిడమ్మ ఉత్సవాలకు దూర ప్రాంతాలనుంచి సైతం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతుండగా వాటిని డిఎస్పీ పరిశీలించారు. ఆలయం వద్ద చేపడుతున్న భక్తుల క్యూ లైన్ లు, భక్తులకు త్రాగునీరు, ఎండకు, వానకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసే రక్షణ చర్యలు, పారిశుద్యం, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలపై ఆలయ అధికారులతో ఆయన చర్చించారు. ఉత్సవాలకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రధాన రహదారి వద్ద క్యూ లైన్ కారణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆయన ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సిఐ వైఆర్కె శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠం మాస్టారుకు నాయకుల పరామర్శ



సామర్లకోట, జూలై 11, జి ఎస్ బి వార్త : విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం ను తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. ఇటీవల ఆయన శస్త్ర చికిత్స పొంది ఆయన గృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, నాయకులు మలిరెడ్డి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి తదితరులు వైకుంఠం మాస్టారును పరామర్శించి ఆయన క్షేమ పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యాన్ని చెప్పి కొంత సమయం ఆయనతో గడిపారు.

# సత్యదేవుని రత్నగిరిపై భక్తజన సందోహం

**సత్యదేవున్ని దర్శించిన 60 వేలమంది భక్తులు**

**అన్ని విభాగాల ఆదాయం సుమారు రూ. 50 లక్షలు**





అన్నవరం, (జి యస్ బి వార్త) జులై - 11: అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరికి శనివారం భక్తుల తాకిడి అధికమై ఆలయ ప్రాంగణాలు రద్దీగా మారాయి.తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాత సేవతో స్వామి, అమ్మవారిని మేల్కొలిపి విశేష పూజలనంతరం తెల్లవారు 5 గంటలనుండి సర్వదర్శణాలు ప్రారంభించారు. సత్యదేవున్ని దర్శించుటకు, వ్రతాలు ఆచరించుటకు వేలాదిగా భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.త్వరితగతిన భక్తులకు సత్యదేవుని దర్శణం పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.వేలాదిగా భక్తులు సత్యదేవుని వ్రతాలు ఆచరించారు.దర్శణం క్యూలైన్లు,వ్రత మండపాలు భక్తులతో కిక్కిరిసాయి.రద్దీ ఎక్కువగా ఉండటం వలన రూ. 200/- అంతరాలయ దర్శణం రెండు గంటలకుపైగా నిలుపుదల చేసి భక్తులందరికీ సాదారణ క్యూలైన్ల ద్వారానే సత్యదేవుని దర్శణం కల్పించారు.దేవస్థానంలో స్వామివారి వ్రతాలు, ప్రసాదాల విక్రయాలు, సత్రం గదుల అద్దెలు,ప్రత్యేక దర్శణాలు, ట్రాన్స్పోర్ట్, కేశఖండన విభాగాల ద్వారా సుమారు రూ. 50 లక్షలు ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలియజేసారు.క్యూలైన్లో భక్తులు త్వరగా ముందుకు సాగేలా "స్వామివారి సేవా బృందం సభ్యులు" విశేష సేవలందించారు.క్యూలైన్లలో భక్తులకు కూలింగ్ వాటర్ సధుపాయం కల్పించారు.భక్తులందరికీ స్వామివారి అన్న ప్రసాద పథకం ద్వారా ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకూ పులిహోర, దద్దోజనం,11 గంటల నుండి నిరంతరాయంగా భక్తులందరికీ స్వామివారి అన్నప్రసాదం అందజేశారు .సత్యదేవుని ప్రసాదం కొరకు విక్రయ కేంద్రాల వద్ద భక్తుల తాకిడి అధికమైంది.వరుస సెలవులు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుండీ అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.రత్నగిరికి వచ్చే భక్తుల సంఖ్య తెల్లవారుజామునుండీ గణనీయంగా పెరుగుతూ,ఉదయం 8 గంటల నుండి తీవ్రమైంది.కొండపైకి వచ్చే వివిధ వాహనాల సంఖ్య అధికంగా ఉన్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కార్లు, ఇతర వాహనాల ట్రాఫిక్ ను సత్యగిరిపై పార్కింగ్ ప్రదేశానికి మళ్ళించారు.దేవస్థానం భద్రతా సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణా చర్యలు చేపట్టారు.దేవస్థానం అధికారులు భక్తుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం విధానాలు అధ్యయనం చేయండి

**అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులకు మంత్రి సూచన**



అన్నవరం, (జి యస్ బి వార్త), జులై – 11 : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరికి విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు గాను తిరుమల తిరుపతి దేవస్థానంలో అవలంబిస్తున్న విధానాలు అధ్యయనం చెయ్యాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులకు సూచించారు. శనివారం పాలకమండలి సభ్యులు మట్టే సత్యప్రసాద్, ఎం. ఎస్. రెడ్డి, రావిపాటి సత్యనారాయణ కలసి దేవాలయ మంత్రిని విజయవాడ వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిసి, పలు అంశాలపై మంత్రితో చర్చించారు. ఈసందర్బంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. తిరుమల (టిటిడి)దర్శణానికి వెళ్ళే భక్తులకు అక్కడ అందుచున్న సేవలపై అద్యయనం చేసేందుకు అన్నవరం దేవస్థానం ఈఓతో పాటు పాలకమండలి సభ్యులు వెళ్ళేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి సూచించారు. తక్షణం టీటీడీ అధికారులతో మంత్రి మాట్లాడి అన్నవరం దేవస్థానం నుండి వచ్చే వీరందరికీ అవసరమైన ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. దేవస్థానంలో జరుగుచున్న పలు అభివృద్ధి పనుల వివరాలు ఈసందర్బంగా సభ్యులు మంత్రికి వివరించారు. దేవస్థానంలో జరుగుచున్న కొన్ని లోపాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వీటిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందిస్తూ త్వరలోనే అన్నవరం దేవస్థానానికి విచ్చేసి పరిశీలిస్తానని, అందరితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. విద్యార్థులకు భోజనాలు పునరుద్దరించండి సత్యదేవుని విద్యాసంస్థల విద్యార్థులకు (జూనియర్, డిగ్రీ) ఈనెల 2 తేదీ నుండి ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం మూడురోజులు తర్వాత నిలిచిపోయిందని, తిరిగి పునరుద్దరించాల్సిందిగా పాలకమండలి సభ్యులు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరగా, పరిశీలన చేసి తగు చర్యలు చేపడతామన్నారు.

# ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళం




ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 11 : విజయవాడ వాస్తవ్యులు వెలగపూడి అశ్వనిదత్ శ్రీమతి దుర్గా ప్రమీలలి దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ ఉ గోపాల స్వామి వారిని దర్శించుకుని శ్రీస్వామి వారి అన్నదాన పథకము నిమిత్తం రూ.50,116/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది.

# పిచ్చుకలంక కు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన



ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) జూలై 11 : ఈనెల 13వ తేదీ సోమవారం నాడు బొబ్బర్లంక – పిచ్చుకులంక వద్ద జరిగే రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చుట సందర్భంగా సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ ,ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నైదియా దేవి, ఆర్డిఓ జీ వివి సత్యనారాయణ.

# జి ఎస్ రావు మరణం రాజకీయ రంగానికి తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి**



అనపర్తి, జులై 11 (జి ఎస్ బి వార్త ) : సీనియర్ రాజకీయ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) మాజీ అధ్యక్షుడు, కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.ఎస్.రావు మరణం పట్ల అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న జి.ఎస్.రావు కన్ను మూయడం బాధాకరమని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో జి.ఎస్.రావు చేసిన సేవలు, రాజకీయ రంగంలో ఆయనకున్న విశిష్ట అనుభవం చిరస్మరణీయమని ఆయన అన్నారు. జి.ఎస్.రావు మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

# అస్సాగో ఇథనాల్ పరిశ్రమ సామర్థ్యం పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ ఒక బూటకం

## పాటంశెట్టి సూర్యచంద్ర

- లాభాలు కంపెనీవారికి... కాలుష్యం,రోగాలు ప్రజలకా?
- ప్రజలకు సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ముగించే కుట్ర?
- ఎమ్మెల్యే శ్రీ నెహ్రూ గారూ, నవీన్ గారు మీరు కాలుష్యకారక పరిశ్రమ పక్షమా?... బాధిత గ్రామాల పక్షమా?..
- పరిశ్రమ కాలుష్య వాస్తవాలపై?14న జరిగే గ్రామసభకు తరలిరావాలని ప్రజలకు సూర్యచంద్ర పిలుపు



గోకవరం జూలై 19 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2 లక్షల లీటర్ల నుండి 3 లక్షల లీటర్లకు పెంచేందుకు ఈనెల 14వ తేదీన నిర్వహించ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కేవలం ఒక ప్రహసనమని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణపై స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కనీస అవగాహన కల్పించకుండా అధికారులు కాలయాపన చేయడం అన్యాయమన్నారు.?ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అస్సాగో ఇథనాల్ పరిశ్రమ వల్ల స్థానిక ప్రజల జీవితాలు ఎలా అతలాకుతలం అవుతున్నాయో పాయింట్ల వారీగా వివరించారు:

1.భూగర్భజలాలుహారతి; ఎండిపోతున్న వ్యవసాయ బోర్లు ఒక్క లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 4 నుండి 5 లీటర్ల స్వచ్ఛమైన నీరు అవసరమవుతుంది. ఇప్పుడు రోజుకు 3 లక్షల లీటర్ల ఉత్పత్తి అంటే, రోజువారీగా సుమారు 15 లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తారు. దీనివల్ల ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల్లోని వ్యవసాయ బోర్లలో నీటి మట్టాలు దారుణంగా పడిపోయాయి. భవిష్యత్తులో తాగునీటికి కూడా కరవు వచ్చి, ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంది.

2. 'డిస్టిలరీ వ్యర్థాల'తో జల కాలుష్యం -- రోగాల బారిన ప్రజలు ఇథనాల్ తయారీ ప్రక్రియలో మిగిలిపోయే వ్యర్థ రసాయన ద్రవాలు (Spent Wash/Effluents) భూమిలోకి ఇంకిపోతుండటం వల్ల చుట్టుపక్కల బావులు, బోర్ల నీరు పూర్తిగా రంగు మారి, దుర్వాసన వస్తోంది. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల స్థానికులకు కిడ్నీ వ్యాధులు, చర్మ వ్యాధులు (Rashes), మరియు జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి.

3. గాలిలో విష వాయువులు -- శ్వాసకోశ వ్యాధులు పరిశ్రమల నుండి వచ్చే కుళ్లిన వాసన (ఖీవతీఎవత్ఖ్ఆశీఅ ాఎశీబతీ) కిలోమీటర్ల దూరం వ్యాపించడంతో ప్రజలు ఇళ్లల్లో ప్రశాంతంగా జీవించలేరు, భోజనం కూడా చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. పరిశ్రమలోని బాయిలర్ల పొగగొట్టాల నుండి వచ్చే కార్బన్, సల్ఫర్ డయాక్సైడ్ మరియు సూక్ష్మ ధూళి కణాలు (ాపీ 2.5), 3 లక్షల లీటర్ల ఇథనాల్ ఉత్పత్తికి రోజుకి సుమారు 225 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) గాలిలో కలవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులకు ఆస్తమా, బ్రాంకైటిస్, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

4 శబ్ద కాలుష్యం -- రాత్రి పూట నిద్రలేని గ్రామాలు భారీ టర్బైన్లు, క్రషింగ్ మిషన్లు, బాయిలర్లు 24 గంటలూ పనిచేయడం వల్ల నిరంతరం వచ్చే భారీ శబ్దాలతో గ్రామాల్లోని ప్రజలు, ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు నిద్రలేమితో మానసిక ఒత్తిడికి (ఎఎజూవతీ-వఅంఆశీఅ) గురవుతున్నారు.

5. వ్యవసాయం, పశుగ్రాసం నాశనం ఫ్యాక్టరీ నుండి వచ్చే బూడిద (ూాంష్ట) చుట్టుపక్కల ఉన్న పంట పొలాలపై పేరుకుపోవడం వల్ల పంట దిగుబడి దారుణంగా పడిపోతోంది. అభివృద్ధి పేరిట పచ్చని పంట పొలాలను శ్మశానాలుగా మార్చవద్దని సూర్యచంద్ర హెచ్చరించారు.

స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి, నవీన్ గారికి విన్నపం! "ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ గారికి, జ్యోతుల నవీన్ గారికి నిజంగా నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే... ఈనెల 14న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సభకు హాజరుకావాలి. ఈ శబ్ద, వాయు, జల కాలుష్యాలపై, భూగర్భ జలాలు అడుగంటిపోవడంపై స్థానిక ప్రజల పక్షాన నిలబడి జ్యోతుల నెహ్రూ తన గళాన్ని విప్పాలి." ఒకవేళ ఎమ్మెల్యే గారు ఈ సభకు రాకుండా మొహం చాటేసినా, లేదా పోలీసులను ఉపయోగించి ప్రజలను నిర్బంధించాలని చూసినా... ఆయన అస్సాగో పరిశ్రమ యాజమాన్యానికి పూర్తిగా అమ్ముడుపోయినట్లుగా ప్రజలు భావించాల్సి ఉంటుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రజలను చైతన్యపరిచే విధంగా మైకు ద్వారా14 తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపే విధంగా పరిశ్రమ పరిసర గ్రామాలైన గుమ్మల్లదొడ్డి, అచ్యుతాపురం, బావాజీ పేట, వెదురుపాక గ్రామాలలో విస్తృతమైన ప్రచారం చేసే విధంగా అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించాలని కోరారు.తాను ఇప్పటికే ప్రభుత్వానికి అధికారికంగా (జుఖస్త్ర 202607071269 ద్వారా) ఫిర్యాదు చేసినా అధికారులు మైకుల ద్వారా గ్రామాల్లో నేటి వరకు అవగాహన కల్పించకపోవడం చూస్తుంటే అధికారులు, ఎమ్మెల్యే, కంపెనీ వారితో కుమ్మక్కయ్యారని అర్థమవుతోందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ సభను అస్సాగో పరిశ్రమ లోపల కాకుండా, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో బహిరంగంగా నిర్వహించాలి. ఫ్యాక్టరీ లోపల పెట్టి మేనేజ్‌మెంట్ మనుషులతో బూటకపు సభ జరుపుతామంటే జరపనివ్వం. అస్సాగో పరిశ్రమ వల్ల నష్టపోతున్న బాధితులు, రైతులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలంతా ఎలాంటి భయాందోళనలు లేకుండా శాంతియుతంగా తమ అభిప్రాయాలను తెలపడానికి 14వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ వేదిక వద్దకు ధైర్యంగా తరలిరావాలని పాటంశెట్టి సూర్యచంద్ర బాధిత గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు


# సర్ సర్వేను పరిశీలించిన ఆర్డివో...




పెద్దాపురం, జూలై 11, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గంలో జరుగుతున్న సర్ సర్వే కార్యక్రమాలను పెద్దాపురం ఆర్డీవో కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. పెద్దాపురం మండలంలోని జి. రాగంపేట, వడ్లమూరు, పులిమేరు, దివిలి, సీఎం పల్లి, తాటిపర్తి, తిరుపతి, మార్లవ, కట్టమూరు గ్రామాలతో పాటు సామర్లకోట మండలంలోని వి కేర్ రాయపురం, మాధవపట్నం, అచ్చంపేట, గొంచాల, ఉండూరు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సర్వే కార్యక్రమం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత సిబ్బందితో మాట్లాడుతూ కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సార్ కార్యక్రమాన్ని గడువులోపు వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది, పాల్గిన్నారు.

# తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, జూలై 11, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. తొలి తిరుపతి క్షేత్రంలో శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనాలకు సుమారు 30 వేల మంది భక్తులు తరలిరాగా స్వామి వారికి రికార్డు స్థాయిలో శనివారం ఒక్కరోజు రూ. 3 లక్షల 55వేల 496 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ అధికారి వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. చైర్మన్ సంధ్యా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ చార్యులు స్వామికి విశేష పూజలు చేశారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని అందజేశారు. స్వామి వారి దర్శనానికి రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ఆలయానికి చేరుకుని క్యూ లైన్ లో వేచివుండి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది, నాయకులు ఏర్పాట్లు చేసి సేవలనందించారు.





# రోటరీ సేవలు పూర్తి పారదర్శకత :పిడిజి బాబి






కాకినాడ జూలై 11, : సమాజానికి అందిస్తున్న సేవా కార్యక్రమాలలో పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ ఎం వీరభద్ర రెడ్డి (బాబి) అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశంలో మాతృ మరియు శిశు ఆరోగ్య మాసోత్సవాలను గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు పెద్ది రత్నాజీ జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగాప్రారంభించారు.సమావేశానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు . సమావేశంలో రోటరీ క్లబ్ నిర్వహణ మరియు కార్యక్రమాలు అనే అంశంపై ముఖ్య అతిథిగా పాల్గొన్న పి డి జి బాబి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 120 సంవత్సరాలు సేవా చరిత్ర కలిగిన రోటరీ ప్రపంచవ్యాప్తంగా సేవ ల ద్వారా ఎంతో మేలు జరిగిందని మరియు జరుగుతోందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 34 జోన్స్ 530 డిస్టిక్ లు 45 వేల క్లబ్బులతో దిగ్విజయంగా రోటరీ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని బాబీ అన్నారు. పోలియో మహమ్మారిని రెండు దేశాలు మినహా ప్రపంచవ్యాప్తంగా రూపుమాపిందని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కు రావడం అంటే ఎంతో ఆనందంగా ఉంటుందని సేవా కార్యక్రమాలు నిర్వహణ తో పాటు శాశ్వత ప్రాజెక్టులపై దృష్టి పెట్టిన ఘనత ఈ క్లబ్ కి చెందిందని పి డి జి బాబి కొనియాడారు .రోటరీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి నూట పది సంవత్సరాలు అవుతుందని దీని ద్వారా అనేక కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తోందని బాబీ చెప్పారు. ప్రతి ఒక్క రోటరీ సభ్యులు రోటరీ ఫౌండేషన్కు తమ వంతు విరాళాన్ని అందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా జరిగే సేవా కార్యక్రమాలకు సహకరించిన వారవుతామని ఆయన కోరారు. విరాళాలు ఇచ్చే దాతలు తాము నిర్దేశించిన సేవా కార్యక్రమాలను ముందుగా సూచించినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా వాటికే వెచ్చించడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. కుశాల్ మల్టీ బ్రాండెడ్ మొబైల్ స్టోర్స్ అధినేత కుశాల్ నూతన సభ్యునిగా రోటరీ పిన్ ను పి డి జి బాబి అందజేసి అభినందించగా క్లబ్బు కార్యదర్శి వడ్డాది ఆదిత్య ,కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి కూడా బొకేలు అందజేసి రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ లోకి సభ్యునిగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు .క్లబ్ సీనియర్ సభ్యులు వైఎస్ఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించి సభ్యులందరూ అభినందనలు తెలిపారు. కార్యదర్శి వడ్డాది ఆదిత్య మాట్లాడుతూ ఈనెల 22న వేలంగి గ్రామంలో డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న సహకారంతో మల్టీ మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యులందరూ ఈ శిబిర విజయవంతనికి సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. పరిసర గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి మాట్లాడుతూ సభ్యులందరూ తమ తమ సభ్యత్వ రుసుమును ను సకాలంలో చెల్లించాల్సిందిగా కోరారు. సమావేశానంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం వీరభద్రారెడ్డిని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ సెంట్రల్ క్లబ్ కు చెందిన పూర్వాధ్యక్షులు వాకచర్ల సూర్యం ,హరిబాబు ,లక్ష్మీనారాయణ తో పాటు గోల్డెన్ జూబ్లీ క్లబ్ కు చెందిన ప్రెసిడెంట్ ఎలెక్ట్ జోగా చందర్రావు (చందు), ఉదయ్ చక్రవర్తి ,చిరంజీవి రెడ్డి, మాజేటి పవన్ ,అప్పసాని కృష్ణకుమారి, నేతి నాగేశ్వరరావు నల్లమిల్లి సత్తిరెడ్డి, బదిరెడ్డి వెంకన్న ,జీకే శ్రీనివాస్,రామారెడ్డి డా.పరశురామ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

గోదావరి తీరమ్

12-07-2026

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శస్త్ర చికిత్స విజయవంతం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ముంబయిలో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డా.దిన్షా పార్థీవాలా నేతృత్వంలోని వైద్యుల బృందం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి సర్జరీ నిర్వహించారు. రొటేటర్ కఫ్ ఇంజ్యూరీతోపాటు, భుజానికి అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటంతో భారీ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ సర్జరీకి మూడున్నర గంటల సమయం పట్టింది. ఆపరేషన్ థియేటర్ నుంచి రికవరీ రూమ్ కి తీసుకువచ్చారు. అనస్థీషియా ప్రభావం నుంచి బయటకు వస్తున్నారు. ప్రస్తుతం శ్రీ పవన్ కళ్యాణ్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

## రేపు జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషనర్ పర్యటన..

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

కాకినాడ,జూలై 11 (జి యస్ బి వార్త), : రాష్ట్ర సమాచార కమిషనర్ ఈ నెల13న కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ వి.ఎస్.కె.చక్రవర్తి ఈ నెల 13వ తేదీన కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. సమాచార హక్కు చట్టం - 2005 లోని సెక్షన్లు 18(3), 18(4) మరియు 19(8)(ఎ) నిబంధనల ప్రకారం, జిల్లా లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, రికార్డులను గౌరవ కమిషనర్ స్వయంగా పరిశీలించడం జరుగుతుందనన్నారు.ఈ పర్యటన నేపథ్యంలో, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు మరియు అప్పీళ్లకు సంబంధించిన రికార్డులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే, ప్రజా సమాచార అధికారులు, ప్రథమ అప్పీలు అధికారుల వివరాలను కార్యాలయాల్లో అందరికీ సులభంగా కనిపించేలా ప్రదర్శించాలని, చట్టం ప్రకారం అన్ని రికార్డులను పర్యవేక్షణకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ సూచించారు.

## ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎస్.సి.నిరుద్యోగ యువతకు-శిక్షణ

కాకినాడ, (జి యస్ బి వార్త), : ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం వి.సి.ఉమేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలమేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎస్.సి.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుట నిమిత్తము అనేక శిక్షణా కార్యక్రమములు అమలు చేయుటకు నిర్ణయించినారు. వీటిలో భాగంగా ఇజ్రాయెల్ దేశంలో హోం బేస్డ్ కేర్ గివర్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన 25 నుండి 45 సంవత్సరముల వయస్సు కలిగిన, GDA/ANM/GNM/ B.Sc Nursing/Post B.Sc.Nursing పూర్తి చేసిన అభ్యర్థులకు ఇంటర్మీడియట్ లెవెల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ (CEFR B2 Level) నందు శిక్షణ ఇచ్చి ఇస్రాయెల్ లో పనిచేయుట ద్వారా, సుమారుగా నెలకు రూ.1,99,770/- లు సంపాదించుటకు అవకాశం కల్పించుటకు నిర్ణయించినారు.

మరియు, 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పాస్ అయ్యి మరియు తగు ప్రామాణిక పరిక్షలు ఉత్తీర్ణత సాధించి, తగు ముందస్తు అనుభవం కలిగిన ఎస్.సి.నిరుద్యోగ యువతకు 1.కిసాన్ డ్రోన్ ఆపరేటర్, 2.డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, 3. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, 4.సోలార్ ౹ాం ఇన్స్టాలర్ (సుర్యామిత్రా), 5. ఎలక్ట్రిక్ వెహికల్ మెయిన్టనెన్స్, 6.బ్యూటీ తెరపిస్ట్, 7.ప్లంబర్ -- జనరల్ కోర్సులలో నైపుణ్య శిక్షణ కల్పించి వారికి ఉపాధి అవకాశములు మెరుగుపరిచుటకు నిర్ణయించినారు. అర్హత మరియు ఆసక్తి కలిగిన ఎస్.సి.నిరుద్యోగ యువతీయువకులుపై కోర్సులలో శిక్షణ పొందుటకు పూర్తి వివరముల కొరకు వారి యొక్క మండల/మున్సిపల్ కార్యాలయములో మరియు ఎస్.సి.కార్పొరేషన్ కార్యాలయం, కాకినాడ వారిని (93989 07208 - 98855 82325) సంప్రదించవచ్చును. శిక్షణ పొందుగోరు అభ్యర్థులు ఈ క్రింది వెబ్సైట్ లింకు ద్వార దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని పూర్తీ చేసిన దరఖాస్తుతో పాటు వారి కుల ధృవీకరణ పత్రము, విద్య అర్హత, ఆధార్ మరియు రైస్ కార్డు నకళ్ళను జతపరచి స్వయముగా గాని, లేదా ఆఫీస్ ఇ-మెయిల్ వఝుజూంఎఎటఎవస్త్రుఎస్త్రఝుఅశ్రీ.ఎశిఎ కు మూడు (3) రోజుల లోపుగా సమర్పించవలెను.

ఇస్రాయెల్ నర్సింగ్ దరఖాస్తు మరియు కోర్సు
పూర్తి వివరముల డౌన్లోడ్ లింకు / :https://tinyurl.com/2yspjyzv
మీ యొక్క మండల/మున్సిపల్ కార్యాలయములో దరఖాస్తును పొందవచ్చును
స్కిల్ ట్రైనింగ్ దరఖాస్తు మరియు కోర్సు
పూర్తి వివరముల డౌన్లోడ్ లింకు :https://tinyurl.com/4trpab6w
మీ యొక్క మండల/మున్సిపల్ కార్యాలయములో దరఖాస్తును పొందవచ్చును

## దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొవ్వాడ లో 15నుండి వారాహి గుప్త నవరాత్రులు.

కాకినాడ : కాకినాడ రూరల్ మండలం, కొవ్వూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వారాహి అమ్మవారి (పీఠం) దేవస్థానం నందు శ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాడ మాస గుప్త నవరాత్రి మహోత్సవములు దేవాదాయ ధర్మదాయశాఖ ఉన్నతాధికారుల సూచనలు ప్రకారం ఆగమ శాస్త్ర, అర్చకుల సూచనల ప్రకారం ఈనెల 15 నుండి 4వ తేదీ వరకు జరుప నిశ్చయింపబడినవని ఈవో చిట్టవరుఝుల శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రులలో ప్రతిరోజు సాయత్రం గం.5-00ల నుండి గం.09-00ల వరకు, 11 రోజులు కూడా విశేషమైన అలంకారములు, వివిధ పుష్ప అలంకరణలు, పుష్పాలతో ప్రత్యేకమైన పూజలు, మంత్ర పుష్పాలు అనంతరం నీరాజనం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగించబడునని అన్నారు. నవరాత్రులలో ప్రతిరోజు ఉచిత అన్నదానం, ప్రసాద వితరణ భక్తులకు ఉదయం గం.11-30 నుండి గం.02-00ల వరకు ఏర్పాట్లు చేయడమైనదన్నారు. ఉత్సవాలలో సమయానుకూలంగా భక్తి గీతాలు, ప్రవచనాలు, భజనలు ఏర్పాటు చేయబడునని,ఉత్సవాలలో ఒకరోజు శ్రీ అమ్మవారి గ్రామ సేవ మేళ తాళములతో, కోలాటం వగైరా సంబరంతో జరుగునన్నారు.ఈ నవరాత్రులు శ్రీ అమ్మవారి ఆలయం నందు లైటింగ్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ ఉత్సవాలు కాకినాడ రూరల్ శాసనసభ్యులు, దేవదాయ ఉన్నతాధికారులు, పోలీసు, పంచాయతీ, విద్యుత్శాఖ ఇతర ప్రభుత్వ శాఖలు,ప్రజా ప్రతినిధుల సహాయ సహకరములతో ఉత్సవములు విజయవంతం చేయుటకు చర్యలు తీసుకొను చున్నామన్నారు.యావన్మంది భక్తులు శ్రీ అమ్మవారి ఆలయమునకు సమర్పించేడి కానుకలు, మొక్కుబడులు ఆలయము నందు గల హుండీలలో మాత్రమే వేయవలసినదిగాను, శ్రీ అమ్మవారికి సమర్పించే చీరలు ఆలయ అర్చకులతో సహా దేవస్థానం వద్ద గల కౌంటర్ లలో గల సిబ్బందికి సమర్పించవలసినదిగాను, సదరు అన్నదాన విరాళములు ఇతర వెండి, బంగారు ఆభరణములకు సంబంధించిన కానుకులను దేవస్థానం వద్ద గల ప్రభుత్వం వారికి మాత్రమే చెల్లించి రశీదు పొందవలసినదిగా తెలియజేశారు. కొవ్వూరులో శ్రీ వారాహి అమ్మవారికి సమర్పించే యావత్తు కానుకలు దేవాదాయశాఖ వారి ద్వారా చెల్లించవలసిన ఆలయం ఇది ఒక్కటేనని, భక్తులు ఇతర వేరేచోట చెల్లించ వద్దని మరియు సమర్పించ వద్దని, అనధికారిక వ్యక్తులు ఎవరికి సమర్పించ వద్దని భక్తులకు తెలియజేశారు.

# ఆర్ ఆర్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా భగవద్గీత పారాయణం





ఏలూరు స్థానిక రామచంద్రరావు పేట కొలివేయువున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయ శాఖ మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం వివిధ ఆలయాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని,కోటి సంపూర్ణ భగవద్గీత పారాయణ మహా యజ్ఞంలో భాగంగా1128 మంది మహిళా భక్తులచే భగవద్గీత పారాయణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నగర ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆలయానికి విచ్చేసిన భక్తులచే వారి గోత్రనామాలతో పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయాలని సంకల్పించగా అంతకుమించి భక్తులు రావడంతో పాలకవర్గ సభ్యులు,ఆలయ సేవకులు ఎంతో చాకచక్యంగా విచ్చేసిన భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా వెంటనే స్పందించి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంలో ఆలయ చైర్మన్ శ్రీమతి పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అలాగే తమకు తోచిన విరాళం,ధనరూపంలో,వస్తూ రూపంలో,ద్రవ్య రూపంలో అందించారు వారందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్,ఆలయ కార్య నిర్వహణ అధికారి,ఆలయ అర్చక బృందం,ఆలయ సేవా బృందం,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే బండారు



రావులపాలెం జూలై 11 (జి యస్ బి వార్త),: ఈనెల 13న కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక పిచ్చుకలంక ప్రాంతంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు రావులపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం శనివారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొవ్వూరు అచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్బంగా రైతులతో ముఖాముఖి మాట్లాడతారని తెలిపారు పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి పర్యటనలో రైతులతో కలిసి పాల్గొనాలని కోరారు ఇందుకు సంబంధించి ఏర్పాట్లను వివరించారు కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ గుత్తుల పట్టాభి రామారావు ఎం కాశురెడ్డి సీనియర్ నేతలు కోట వెంకటేశ్వరరావు కె వి రెడ్డి వెలగల సతీష్ రెడ్డి కే శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మరిడమ్మ జాతర మహోత్సవాలపై సమీక్ష సమావేశం

పెద్దాపురం, జూలై 11, (జి యస్ బి వార్త), : ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించనున్న మరిడమ్మ జాతర మహోత్సవాల ఏర్పాట్లపై పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో శనివారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్దాపురం డీఎస్పీ ఏబీజి తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఆలయ అధికారులు, జాతర కమిటీ సభ్యులు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై డీఎస్పీ తిలక్ చర్చించారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వైఆర్కె శ్రీనివాస్, ఎస్సై పాపారావు పాల్గొని జాతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# కాకినాడ జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్






కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మహిళలు, చిన్నారులు, ప్రజలు సురక్షితంగా సంచరించేలా పోలీసు సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని నిర్మానుష్య ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా గాల్లో నుంచి నిరంతర నిఘా నిర్వహిస్తున్నారు. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా అనుమానాస్పద కదలికలు, అసాంఘిక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత పోలీసు బృందాలను వెంటనే అప్రమత్తం చేస్తూ తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా కాకినాడ జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

## రేపు తూర్పుగోదావరి జిల్లాకు సీఎం చంద్రబాబు రాక...

ధవలేశ్వరం బ్యారేజ్ కొత్త గేట్లు ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేయనున్న సీఎం...



మండపేట నియోజకవర్గంలోని రైతులు హాజరు కావాలని ఎమ్మెల్యే వేగుళ్ళ పిలుపు...

మండపేట (జిఎస్ బి వార్త) : ఈ నెల 13 సోమవారం తూర్పుగోదావరి జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండపేట నియోజకవర్గ పరిధిలోని టీడీపీ రైతు నాయకులతో ఎమ్మెల్యే వేగుళ్ళ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి డెల్టా రైతాంగ నమ్మకమైన వారధి అయిన సర్ ఆర్థర్ కాటన్ (ధవళేశ్వరం) బ్యారేజీ ఆధునీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం శుభపరిణామన్నారు. సుమారు రూ.150 కోట్ల భారీ వ్యయంతో 117 కొత్త గేట్ల ఏర్పాటు, 12 హెడ్ స్లూయిస్ గేట్ల మరమ్మతు పనులకు ముఖ్యమంత్రి స్వయంగా శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల గోదావరి డెల్టా పరిధిలోని ముఖ్యంగా మండపేట నియోజకవర్గంలోని వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని, రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సోమవారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద జరిగే ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి, ఆ తర్వాత జరిగే సీఎం రైతు ముఖాముఖి సమావేశానికి మండపేట నియోజకవర్గంలోని రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## 15 నుండి వారాహి హోమాలు



కాకినాడ జూలై 11, **(గోదావరి తీరమ్ ప్రతినిధి) :** జ్యోతిష విజ్ఞాన ప్రతిష్టానం ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 23 వరకు తొమ్మిది రోజులు పాటు విశేషమైన వారాహి అమ్మవారి హోమాలు నిర్వహిస్తున్నట్లు ప్రతిష్టానం కార్యదర్శి ప్రముఖ జ్యోతిషపండితులు డాక్టర్ పుసులూరి ఫణి శర్మ తెలిపారు. ఆషాడ మాసంలో వారాహి నవరాత్రులు సందర్భంగా ఆషాడ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజులు పాటు జ్యోతిష పండితులు మరియు వేద పండితులు సమక్షంలో రిత్వికులు ఈ విశేష హోమ కార్యక్రమాన్ని ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి కాకినాడ రామారావు పేట ఆంధ్ర బ్యాంకు పక్కన ఉన్న ప్రతిష్టాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హోమంలో పాల్గొనదలచిన వారు ముందుగా వారి గోత్రనామాలను తెలియపరచాల్సిందిగా కోరారు. వారాహి అమ్మవారి పూజ మరియు హోమం ద్వారా భక్తులు తమ ఇష్టకామ్యార్థాలను నెరవేర్చుకోవడానికి ఎంతో అవకాశం ఉందని ఇటువంటి విశేష పూజా కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొనవలసిందిగా డాక్టర్ ఫణి శర్మ కోరారు. ఇతర వివరాలకు డాక్టర్ ఫణి శర్మ 9440490999 ,దత్తాత్రేయ శర్మ 9494663775, రాజేష్ 9949 053889 లో సంప్రదించవలసిందిగా ఆయన కోరారు .గత నాలుగు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వారాహి నవరాత్రుల సందర్భంగా హోమాలను నిర్వహిస్తూ ఎంతోమంది భక్తులకు వారి వారి ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం చేసుకున్నారని ఆయన తెలిపారు. హోమల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తుల్లో మాత్రమే రావలసి ఉంటుందని స్పష్టం చేశారు. హోమ కార్యక్రమం ముందుగా వారాహి అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ప్రముఖ జ్యోతిష పండితులు వేద విజ్ఞాన ప్రతిష్టాన ప్రతిష్టాపకులు స్వర్గీయ డాక్టర్ చెరుకుపల్లి లక్ష్మీ నరసింహ శర్మ తైల వర్ణ చిత్రపటానికి శిష్య బృందం చే భక్తాంజలి ఘటించడం జరుగుతుందని డా .ఫణి శర్మ తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## నితిన్ లైనప్ లో కనిపిస్తున్న ఆ బిగ్ చేంజ్ ఏంటి?




ఒక సినిమా రిజల్ట్ తేడా కొడితే చాలు, హీరోల మార్కెట్ ఈక్వేషన్స్ మారిపోతుంటాయి. ముఖ్యంగా వరుసగా కొన్ని ప్రాజెక్ట్స్ ఆశించిన స్థాయిలో ఆడనప్పుడు, నెక్స్ట్ స్క్రిప్ట్స్ సెలెక్షన్ లో ఎలాంటి అడుగులు వేస్తున్నారనేది ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతుంది. హీరో నితిన్ రీసెంట్ లైనప్ చూస్తే ఈ విషయం క్లియర్ గా అర్ధమవుతుంది. భీష్మ తర్వాత బాక్సాఫీస్ వద్ద సరైన బ్రేక్ కోసం చూస్తున్న ఈ లవర్ బాయ్, ఇప్పుడు సీనియర్ దర్శకుల కంటే ఎక్కువగా కొత్త తరం మేకర్స్ వైపు మొగ్గు చూపుతుండటం హైలెట్. ప్రస్తుతం నితిన్ లైన్ లో పెట్టిన ప్రాజెక్టుల లిస్ట్ చూస్తే ఒక బిగ్ చేంజ్ కనిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నరి–సోము అనే డెబ్యూ దర్శకులతో ఒక సినిమా చేస్తుండగా, నాని వాల్ పోస్టర్ సినిమా నిర్మాణంలో దండోరా ఫేమ్ మురళి కాంత్ తో మరో ప్రాజెక్ట్ కి రెడీ అయ్యాడు. దీనితో పాటు 'ఆయ్' సినిమాతో హిట్ కొట్టిన అంజి దర్శకత్వంలో శ్రేష్ట్ మూవీస్ లో మరో సినిమా డిసెంబర్ నుండి ట్రాక్ ఎక్కబోతోంది. ఈ లైనప్ అంతా గమనిస్తే నితిన్ కంప్లీట్ గా యంగ్ బ్లడ్ ని నమ్ముకున్నాడనే విషయం తెలుస్తోంది. పెద్ద డైరెక్టర్ల కాంబినేషన్ల కంటే ఇలాంటి యంగ్ మేకర్స్ ని లైన్ లో పెట్టడం వెనుక బలమైన కమర్షియల్ లెక్కలు ఉంటాయనేది ట్రేడ్ టాక్. కొత్త దర్శకులు లేదా ఒకే ఒక్క హిట్ లో ఉన్న యంగ్ మేకర్స్ రాసే స్క్రిప్ట్స్ లో నేటి తరం ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే ఐడియాలు ఎక్కువగా ఉంటాయి. రొటీన్ మాస్ బిల్డప్‌ల జోలికి వెళ్లకుండా, కథలోని కంటెంట్ ని నమ్మి సినిమాలు తీసే స్కోప్ ఇక్కడ ఎక్కువగా దొరుకుతుంది. పైగా సితార, శ్రేష్ట్ మూవీస్ లాంటి క్రేజీ ప్రొడక్షన్ హౌసెస్ సపోర్ట్ ఉండటం వల్ల ప్రాజెక్ట్స్ పై బిజినెస్ పరంగా కూడా ఒక పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. అయితే ఈ తరహా ప్రయోగాలు నితిన్ కి ఎంతవరకు సేఫ్ జోన్ ఇస్తాయనేది ఇప్పుడే బల్లగుద్ది చెప్పలేం. ఎందుకంటే డెబ్యూ మేకర్స్ కి మేకింగ్ పరంగా బోలెడు ప్లస్ లు ఉన్నప్పటికీ, థియేటర్ కి జనాలను రప్పించే విషయంలో కమర్షియల్ ఈక్వేషన్స్ ఒక్కోసారి తలకిందులు కావచ్చు. గతంలో నితిన్ కెరీర్ లో కొన్ని ప్రయోగాత్మక అటెంప్ట్స్ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయినప్పటికీ, రొట్ట ఫార్ములా కథలతో రిస్క్ చేయడం కంటే ఇలాంటి కొత్త ఆలోచనలు ఉన్న దర్శకులతో ట్రావెల్ అవ్వడం వల్ల నటుడిగా తనను తాను సరికొత్తగా ప్రెజెంట్ చేసుకునే అవకాశం మాత్రం దక్కుతుంది. ఇక ఈ కొత్త కాంబినేషన్ల గేమ్ ప్లాన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రిజల్ట్ ఇస్తుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది. ప్రతి సినిమా ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టాల్సిన అవసరం లేదు, అలాగే ఈ ప్రయోగాలు సక్సెస్ కావు అని ముందే డిసైడ్ చేయడం కూడా కరెక్ట్ కాదు. టాలీవుడ్ లో మారుతున్న ట్రెండ్ కి తగ్గట్టుగా నితిన్ తన లైనప్ ని పక్కాగా రీడిజైన్ చేసుకుంటున్నాడు అనేది మాత్రం కనిపిస్తోంది. రాబోయే ఈ మూడు ప్రాజెక్టులు అతని కెరీర్ కి ఎలాంటి బూస్ట్ ఇస్తాయో చూడాలి.

## గ్లామర్‌తో కట్టేసిన నిధి అగర్వాల్: ఫ్లాపుల్లోనూ తగ్గని 'ఇస్మార్ట్' క్రేజ్




ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామరస్ ఫోటోలతో అభిమానులను అలరిస్తూనే ఉంటుంది. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తులలో నిధి ఒలకబోసిన అందాలు.. తన ఇంటెన్స్ లుక్స్ కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి. ఈ లేటెస్ట్ గ్లామర్ ఫోటోలతో నిధి అగర్వాల్ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ఈ యంగ్ బ్యూటీ ఫోటోలను షేర్ చేసిన కేవలం 4 గంటల వ్యవధిలోనే లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. నిధి అందానికి ఫిదా అయిన నెటిజన్లు, అభిమానులు హార్ట్– బ్లాక్ హార్ట్– ఫైర్ ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను పూర్తిగా నింపేస్తున్నారు. జార్జియస్ (అద్భుతంగా ఉన్నావు), –బ్యూటిఫుల్ బ్లాక్ క్వీన్– అంటూ నెటిజన్లు నిధి రూపానికి మురిసిపోతూ రకరకాలుగా కామెంట్లు పెడుతున్నారు. దీంతో ఈ ఫోటోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌పై క్షణాల్లో వైరల్‌గా మారాయి. నిజానికి నిధి అగర్వాల్ కెరీర్ పరంగా ఇటీవల కాలం పెద్దగా కలిసిరాలేదనే చెప్పాలి. టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ పీరియాడిక్ డ్రామా.. పవన్ కళ్యాణ్ సరసన నటించిన ప్రతిష్టాత్మక చిత్రం –హరి హర వీర మల్లు–తో పాటు.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన –రాజా సాబ్– చిత్రాల్లో నిధి కథానాయికగా మెరిసింది. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ రెండు భారీ బడ్జెట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసి..ఈ ఏడాది బిగ్గెస్ట్ ఫ్లాపులుగా నిలిచాయి. అయితే బాక్సాఫీస్ వద్ద వరుసగా రెండు భారీ డిజాస్టర్లు పడినప్పటికీ నిధి అగర్వాల్ కెరీర్‌కు మాత్రం ఎలాంటి డోఖా లేదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

## మొదటి రోజు అఖిల్ కెరీర్ బెస్ట్.. పాజిటివ్ మౌత్ టాక్ ప్లస్!




అక్కినేని యువ హీరో అఖిల్ నటించిన తాజా చిత్రం –లెనిన్– థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అఖిల్ గత చిత్రాలతో పోలిస్తే మిశ్రమ స్పందనలతో ఈ సినిమాకు పెద్దగా నెగటివ్ రివ్యూలు ఏమీ రాకపోవడం విశేషం. మెజారిటీ ప్రేక్షకుల నుండి పాజిటివ్ స్పందనే వ్యక్తమవుతోంది. థియేటర్లకు వచ్చిన ఆడియన్స్ సినిమా బాగుందంటూ సానుకూలంగా స్పందిస్తుండటంతో, లభించిన పాజిటివ్ మౌత్ టాక్ సినిమా వసూళ్లకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. –లెనిన్– చిత్రం బి, సి సెంటర్ల ప్రేక్షకులను భారీగా ఆకర్షిస్తూ బాక్సాఫీస్ వద్ద ఘనమైన పరుగును అందుకుంది. ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజే 13 కోట్ల నుండి 15 కోట్ల రేంజ్‌లో ఓపెనింగ్స్ సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ కలెక్షన్లు 15 కోట్ల మార్కును దాటితే గనుక అఖిల్ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే రికార్డుగా నమోదు కానుంది. ఈ చిత్రంలో లెనిన్ పాత్రలో అఖిల్ నటనకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. గత సినిమాలతో పోలిస్తే అఖిల్ నటుడిగా ఎంతో పరిణతి చెందాడని పలు సమీక్షలలో క్రిటిక్స్ ప్రశంసించారు. భావోద్వేగ సన్నివేశాలలో, యాక్షన్ సీక్వెన్స్‌లలో అఖిల్ పలికించిన హావభావాలు, నటన సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని.. కథను తన భుజాలపై నడిపించాడని విమర్శకులు ప్రత్యేకంగా కీర్తిస్తున్నారు. నిజానికి అఖిల్ సినిమా ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ హార్డ్ వర్కింగ్ హీరో. మెగాస్టార్ వారసుడు రామ్ చరణ్ సినిమా కోసం ఎంతగా కష్టపడతారో.. అఖిల్ కూడా సినిమా కోసం అంతే కష్టపడే తత్వాన్ని తన తండ్రి కింగ్ నాగార్జున నుండి అందిపుచ్చుకున్నాడు. తన మొదటి సినిమా –అఖిల్– నుండి కూడా అతడిలో కష్టపడాలనే తపన, కసి స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. అయితే దురదృష్టవశాత్తూ గతంలో అతడు ఆశించిన స్థాయిలో పెద్ద విజయాలు దక్కలేదు. కానీ –లెనిన్– ఇచ్చిన పాజిటివ్ వర్డ్ .. సక్సెస్‌తో ఇప్పుడు అఖిల్ లో సరికొత్త జోష్ కనిపిస్తోంది. ఎనర్జీ లెవల్ చూసి స్టన్ అయిన క్రిస్టోఫర్ నోలన్ ఈ పాజిటివ్ మౌత్ టాక్ ఇలాగే కొనసాగితే మొదటి వారాంతం (ఫస్ట్ వీకెండ్) ముగిసేసరికి ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అత్యంత భారీ వసూళ్లను సాధించేందుకు ఆస్కారం ఉంది. ఈ విజయంతో అఖిల్ కెరీర్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మొదటి పెద్ద కమర్షియల్ హిట్ దక్కినట్లేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. సినిమాకు వస్తున్న ఆదరణ చూసి చిత్రబృందం ఎంతో ఉత్సాహంగా, ఎమోషనల్‌గా కనిపిస్తుండగా.. తాజా పాజిటివ్ టాక్ అక్కినేని అభిమానుల్లో సరికొత్త పూనకాలను నింపుతోంది.

## కేతిక శర్మకు బాలీవుడ్‌లోను బిగ్ ఢమాల్




ఢిల్లీ బ్యూటీ కేతిక శర్మ టాలీవుడ్‌లో తన గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకున్నా ఆశించిన స్థాయిలో స్టార్ డమ్‌ను మాత్రం అందుకోలేకపోయింది. ఈ క్రమంలోనే బాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భారీ ఆశలతో హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. బాలీవుడ్ మోస్ట్ సక్సెస్‌ఫుల్ కామెడీ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన –ధమాల్ 4– చిత్రంలో కేతికకు ఒక మంచి అవకాశం దక్కింది. అయితే తాజాగా విడుదలైన ఈ సినిమా మిశ్రమ స్పందనలతో ప్రజలు పెదవి విరిచేయడం కేతికను నిరాశపరిచింది. హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన –ధమాల్ 4– చిత్రానికి యావరేజ్ రివ్యూలు వచ్చాయి. ఫస్టాఫ్‌లో వచ్చే కొన్ని కామెడీ సీన్లు కుటుంబ ప్రేక్షకులను అలరించినా.. సెకండాఫ్‌కి వచ్చేసరికి స్క్రీన్‌ప్లే పూర్తిగా పట్టు కోల్పోయిందని.. సినిమా చాలా ఫ్లాట్‌గా ముగిసిందని విమర్శలు వచ్చాయి. ధమాల్ ఫ్రాంచైజీకి ఉండే అసలైన క్రేజీ.. మ్యాడ్‌నెస్– కామెడీ ఇందులో లోపించిందని ట్రేడ్ వర్గాలు తేల్చేశాయి. లీడ్ యాక్టర్స్ అందరూ బాగానే నటించినా.. బలహీనమైన కథనం కారణంగా కేతిక శర్మ పెట్టుకున్న బాలీవుడ్ ఆశలపై ఈ సినిమా నీళ్లు చల్లింది. ఇక కేతిక శర్మ టాలీవుడ్ కెరీర్ విషయానికి వస్తే.. పూరి జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరి సరసన –రొమాంటిక్– చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. తన బోల్డ్ లుక్స్‌తో మెప్పించిన ఈ భామ ఆ తర్వాత నాగశౌర్య సరసన –లక్ష్య–, మెగా హీరో సాయి ధరమ్ తేజ్ సరసన –రంగ రంగ వైభవంగా–, ఉస్తాద్ రామ్ పోతినేని సరసన –బ్రో– చిత్రంలోనూ మెరిసింది. ఇలా వరుసగా యువ హీరోలతో జతకట్టినా.. ఈ సినిమాలేవీ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపించలేకపోయాయి. వరుస పరాజయాల కారణంగా కేతికకు ఇటీవలి కాలంలో తెలుగు చిత్ర పరిశ్రమలో కొత్త అవకాశాలు బాగా తగ్గిపోయాయి. టాలీవుడ్ మేకర్స్ ఈ బ్యూటీ వైపు పెద్దగా మొగ్గు చూపకపోవడంతో కేతిక తన రూట్ మార్చక తప్పలేదు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం పొరుగు పరిశ్రమ కోలీవుడ్ (తమిళం) పైనా దృష్టి సారించింది. తెలుగులో బ్రేక్ దక్కకపోయినా.. తమిళ తంబీలను అలరించి అక్కడైనా తన లక్‌ను మార్చుకోవాలని ఈ గ్లామర్ బ్యూటీ గట్టిగా ప్రయత్నిస్తోంది. 2026–27 సీజన్‌లో కేతిక శర్మ నటించిన చిత్రాలు కొన్ని విడుదలకు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా తమిళంలో హిప్ హాప్ థమిజ సరసన బ్లాక్‌బస్టర్ సీక్వెల్ –మీసయ్య మురుక్కు 2– లో నటిస్తోంది. దీంతో పాటు –లైలా– అనే మరో తమిళ క్రేజీ ప్రాజెక్ట్‌లోనూ భాగమైంది. అలాగే ప్రముఖ దర్శకుడు రాజేష్ ఎమ్ సెల్వ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఒక భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీలోను ప్రస్తుతం కేతిక షూటింగ్‌లో పాల్గొంటోంది. మునుముందు ఈ వరుస తమిళ చిత్రాలైనా కేతిక శర్మ కెరీర్‌కు బిగ్ బ్రేక్ ఇస్తాయేమో వేచి చూడాలి.



రాయల్ బ్లూ లెహంగాలో బంధవి శ్రీధర్ ఆకట్టుకునే రూపం

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Future Wars Will Still Be Won By Resolve And Soldiers : Defence Min Rajnath Singh



Visakhapatnam : Future wars may be fought with Artificial Intelligence, but they will still be won by national resolve, trained soldiers and robust military power, Defence Minister Rajanth Singh said on Saturday. Speaking at the commissioning ceremony of INA Mahendragiri here, Singh also said Andhra Pradesh has emerged as a new powerhouse of India's defence and aerospace manufacturing. SouthAsians & Diaspora "Future wars may be fought with Artificial Intelligence, but they will still be won by national resolve, trained soldiers and the capable military power. So, I would say that new technologies and conventional platforms are not opposed to each other, but supplement each other, complete each other. Without conventional platforms, new technologies are incomplete in themselves," he said.

According to Singh, it is certain that new technologies have certainly reshaped warfare, but they have not diminished the role of conventional warfare means. The strong conventional capability that is still necessary for the fulfilment of basic principles of war is as important as it was before. Describing INS Mahendragiri as part of the Project 17A Nilgiri-class stealth frigate programme, he said it was the sixth project 17A frigate and the last of the four warships built by MDL under the programme.

Calling it the concluding jewel of MDL's Project 17A series, he expressed confidence that the shipyard would continue building similar advanced warships. Recalling the induction of earlier Project 17A frigates, Singh said INS Nilgiri was commissioned in January 2025, INS Udaygiri and INS Himgiri in August 2025, INS Taragiri in April 2026 and INS Dunagiri in June 2026 before INS Mahendragiri joined the Navy on Saturday. Singh said INS Mahendragiri has a full-load displacement of about 6,670 tonnes, can attain speeds of up to 28 knots and is capable of simultaneously countering aerial threats, enemy surface vessels and submarinesas a multi-mission stealth frigate.

## TMC Loyal Side At Calcutta HC For No Access To 3 Frozen Bank Accounts



Kolkata: A day after getting an interim relief from the Calcutta High Court to run its three frozen bank accounts through an HC-appointed special officer to meet daily expenses, Trinamul Congress supremo Mamata Banerjee and her loyalists again moved the HC for failing to operate them still due to a similar action by the Enforcement Directorate (ED) in its money laundering probe. Their counsel Kishor Dutta drew the attention of Justice Krishna Rao at the HC to their grievance on Friday. He alleged that Ms Banerjee's followers can not access their party's three accounts at a private bank as the ED also froze them with a total balance of ?440.42 crores under the Prevention of Money Laundering Act recently following the steps of the Bidhannagar City Police. Mr Dutt further pointed out that the stalemate unfolded even after Justice Sougata Bhattacharya of the HC granted Ms Banerjee's loyalists limited access on Thursday to the three bank accounts through supervision of a special officer, Subrata Talukdar, also a retired judge. After hearing his submission, Justice Rao allowed them to file a petition. The matter is expected to be heard next week. Meanwhile, Ms Banerjee's camp suffered yet another blow as the state police froze 12 more bank accounts of their party in two phases. These accounts, which exist in some PSU and private banks in and around Kolkata, are estimated to have nearly ?1000 crores in deposits, according to sources.

## Russia Attacking Kyiv with Missiles, Explosions Heard



KYIV, Ukraine: AFP journalists heard two series of explosions in Ukraine's capital Kyiv on Saturday, with an air alert siren sounding minutes after the first blast. Moscow has been firing missiles and drones at Kyiv almost daily since launching its invasion in February 2022. But a spate of deadly attacks using dozens of ultra-fast ballistic missiles have recently challenged Ukraine's air defences.

In one such attack this week, the blast of a missile over the Kyiv skyline rocked sleeping residents even before the city's air alert sirens managed to sound. Tymur Tkachenko, head of Kyiv's military administration, confirmed on Telegram that Russia was "attacking the capital with missiles". He urged residents to "stay in a safe place". AFP heard at least five explosions early Saturday, followed by a second wave shortly after. The attacks came one day after Ukrainian drone strikes hit oil refineries in southern Russia, as Kyiv targets its foe's energy infrastructure.

## PM Modi Holds Bilateral Talks with New Zealand Counterpart Luxon



Auckland: Prime Minister Narendra Modi held bilateral talks with his New Zealand counterpart, Christopher Luxon, in Auckland on Saturday (local time). The bilateral discussions were preceded by a ceremonial welcome at the Government House, where Prime Minister Modi was accorded a Guard of Honour. Later today, the Prime Minister is scheduled to interact with prominent business and sports personalities. Reflecting the strong people-to-people ties between India and New Zealand, the Prime Minister will also address a large gathering of the Indian diaspora, as per the Ministry of External Affairs (MEA).

On Friday, shortly after arriving in Auckland, PM Modi described his visit as "historic." In a post on X, he thanked Prime Minister Luxon for the welcome at the airport and highlighted that this is the first visit by an Indian Prime Minister to New Zealand in four decades. "Reached Auckland a short while ago. Thankful to Prime Minister Luxon for the welcome at the airport. This visit is historic, being the first Prime Ministerial visit to New Zealand in four decades," he wrote.

Sharing visuals of his arrival, PM Modi expressed optimism regarding his talks with PM Luxon on the bilateral partnership and his upcoming community address. "Look forward to holding talks with Prime Minister Luxon and discussing the complete range of the India-NZ friendship. I will also be addressing a community programme tomorrow in Auckland," he added. PM Modi arrived in Auckland on Friday and was greeted by Prime Minister Christopher Luxon, with whom he shared a warm embrace. This visit is taking place at the invitation of Prime Minister Luxon.

Following the signing of a Free Trade Agreement in April this year, this visit is expected to act as a catalyst to generate further momentum in trade and bilateral relations. The two leaders previously held a bilateral meeting in New Delhi on March 17, 2025, during Prime Minister Luxon's official visit to India. History Before arriving in Auckland, PM Modi concluded a highly successful visit to Australia, where he participated in the third Australia-India Annual Leaders' Summit with his Australian counterpart, Anthony Albanese. That visit marked a significant milestone in the two nations' six-year Comprehensive Strategic Partnership. The meeting, hosted in Melbourne, resulted in a landmark suite of agreements focused on reinforcing Indo-Pacific security architecture, securing critical mineral supply chains, and accelerating the transition to clean energy.

## We Have Zero Trust in US: Ghalibaf Says Iran Prepared for Full-Scale Defence



Tehran: Iranian Parliament Speaker Mohammad Bagher Ghalibaf stressed on Friday (local time) that Tehran remains prepared for "full-scale defence" should the US betray the Memorandum of Understanding signed by the two countries last month. In an official Telegram post regarding his meeting with the Speaker of the Indonesian People's Consultative Assembly, Ahmad Muzani, Ghalibaf asserted that Iran has "zero trust" in the US, a sentiment he said he communicated to American Vice President JD Vance during the recent peace negotiations.

"During the negotiations, I made it clear to the Vice President of the United States that we have zero trust in you. In my view, only those prepared for war can negotiate with the U.S. We have never ceased our preparations to defend our country. The moment the Americans betray any understanding, we are prepared for a full-scale defence; we will stand firmly against them and will claim the rights of the Iranian nation," the post stated. These remarks come against the backdrop of recent comments by U.S. President Donald Trump, who stated that while Washington has agreed to continue talks with the Islamic Republic at Tehran's request, US considers the ceasefire between the two sides to be "over." "The Islamic Republic of Iran has asked us to continue 'talks.' We have agreed to do so, but the United States has stated to them, in no uncertain terms, that the ceasefire is OVER!" Trump wrote in a post on Truth Social. Trump's comments coincide with the arrival of Qatari negotiators in Iran, who are attempting to ease tensions and resume U.S.-Iran talks. According to CNN, citing a diplomat familiar with the matter, the visit was planned in coordination with the United States. The talks aim to de-escalate tensions and facilitate a potential return to negotiations between Washington and Tehran.

## Thousands Shelter in Taiwan as Typhoon Lashes Japan Islands



KEELUNG, Taiwan: More than 14,000 people in Taiwan have fled their homes, and many shops remain closed, as a typhoon pounding Japan's remote southwestern islands swept towards China on Saturday. Typhoon Bavi knocked out power to thousands in Okinawa and lashed northern Taiwan as it bore down on storm-battered China, where it is expected to make landfall early Sunday. Streets were largely deserted in Taiwan's port city of Keelung, which is expected to be one of the hardest hit areas on the island, as Bavi whipped up strong winds and dumped heavy rain.

"Everyone is afraid of the severe weather and staying indoors, but I only came out because I have orders," a breakfast shop owner surnamed Tsai told AFP. "Some people are on duty and wouldn't have anything to eat so I still need to deliver food to them," the 50-year-old said. "If the wind and rain start picking up in a bit, I'll be heading home early." After hitting Guam and the Northern Marianas on Monday as a super typhoon, Bavi was downgraded to a typhoon as it moved across the Pacific Ocean. Also Read - Trump Says 1,000 Missiles Locked an Bavi's maximum sustained wind speeds slowed to 144 kilometres (89 miles) per hour, with gusts of around 180 kilometres per hour, on Saturday, Taiwan's Central Weather Administration (CWA) said, as the storm "weakened in intensity". The CWA warned of "extremely torrential rain" across northern Taiwan and "dangerous waves" of up to 10 metres (33 feet) high along the coast as Bavi neared the island's north. More than 27,000 households are without power. "The typhoon's impact will be more significant during the daytime today," CWA forecaster Jason Cheng told AFP. "The period of greatest impact is expected around noon through the afternoon." Bavi had been on track on Friday to be the largest typhoon to hit Taiwan in more than 30 years, but since then its strong-wind radius has shrunk to 350 kilometres, Cheng said.

# కడుపులోని గ్యాస్, అసిడిటీ క్షణాల్లో తగ్గేందుకు సోంపు





కొంతమందికి కొద్దిగా తినగానే వెంటనే కడుపు నిండి పోయినట్లుగా మంటగా అనిపిస్తుంది. అసిడిటీ, గ్యాస్‌తో కడుపు మొత్తం ఉబ్బిపోతుంది. అలాంటివారు నేచురల్‌గానే సమస్యని తగ్గించేందుకు డాక్టర్ చెప్పే ఓ రెమిడీని ఫాలో అవ్వండి.

సరైన విధానంలో తినకపోవడం, టెన్షన్స్, ఎక్కువగా ఫ్రైడ్, మసాలా, జంక్ ఫుడ్ తినడం వంటి కారణాల వల్ల కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి సమస్యలొస్తాయి. ఈ సమస్య వచ్చిందంటే చాలా మంది ఇబ్బంది పడుతారు. శ్వాస తీసుకున్నప్పుడు కూడా ఛాతీలో ఏదో గుచ్చుకున్నట్లవ్వడం, త్రేన్పులు రావడం, కడుపు మొత్తం ఉబ్బిపోయినట్లుగా ఉండడం ఇలా ఎన్నో సమస్యలు ఉంటాయి. వీటన్నింటిని దూరం చేసేందుకు మందుబిళ్లలు, సిరప్స్ వాడతారు. అలా కాకుండా నేచురల్‌గానే సమస్య దూరమయ్యేందుకు డాక్టర్ రవి గుప్తా ఓ ఇంటి చిట్కాని షేర్ చేశారు. దీని వల్ల 10 నుంచి 12 సెకన్లలోనే సమస్య నుంచి బయటపడొచ్చొని సూచిస్తున్నారు.


సోంపులోని నూనె వంటి గుణాలు కడుపులోని అదనపు ఆమ్లాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. ఇవి పేగులు, కండరాలని సడలించి గ్యాస్, గుండెల్లో మంట నుండి రిలీఫ్‌ని ఇస్తాయి. అందుకే, ఎన్నో రోజుల నుంచి చాలా మంది తినగానే సోంపుని తింటారు. ఫుడ్ తినగానే కడుపులో భారంగా, ఛాతీ, గొంతులో మంటగా అనిపిస్తే ఈ టిప్‌ని ఫాలో అవ్వొచ్చు.

అసిడిటీ లక్షణాలు తగ్గేందుకు ఓ గ్లాసు చల్లని పాలు తాగడం మంచిది. దీని వల్ల కడుపులోని యాసిడ్ బ్యాలెన్స్ అవుతుంది. నేచురల్ యాంటాసిడ్ అయిన కాల్షియం కార్బోనేట్ ఉండే పాలు అదనపు అసిడిటీ ఉత్పత్తిని తగ్గిస్తాయి. కడుపులోని అదనపు ఆమ్లాన్ని గ్రహించి గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ నుంచి ఇన్‌స్టంట్ రిలీఫ్‌ని ఇస్తాయి. అయితే, పాలు అందరికీ పడకపోవచ్చు. కొంతమందికి పాలు పడొచ్చు. మరికొంత మంది లాక్టోస్ పడని వారికి పాలు కడుపులోని ఆమ్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. కాబట్టి, మీకు పాలు పడతాయో లేదో చూసి తాగండి.

సహజంగానే అరటిపండ్లలో ఆల్కలీన్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపులోని అసిడిటీని బ్యాలెన్స్ చేస్తాయి. వాటిలోని పొటాషియం, సహజ యాంటాసిడ్స్ కడుపు పొరని కప్పి ఆమ్లత్వం మండే అనుభూతిని తగ్గిస్తాయి. అదనపు శ్లేష్మం ఉత్పత్తిని ప్రేరేపించి అసిడిటీని తగ్గిస్తాయి. తీవ్రమైన గ్యాస్, అసిడిటీకి ఇంటి చిట్కాగా అరటిపండ్లని తినొచ్చు. దీంతో జీర్ణక్రియ హెల్దీగా మారుతుంది.

ఇక సమస్య రాకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవి మసాలా, నూనెలు, ఫ్రైడ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల అసిడిటీ ఎక్కువగా వస్తుంది. కాబట్టి, వాటికి దూరంగా ఉండాలి. చిన్న చిన్న ముద్దలుగా తినాలి. తక్కువగా ఆహారాన్ని తీసుకోవాలి. దీంతో జీర్ణవ్యవస్థపై భారం తగ్గుతుంది. నీటిని ఎక్కువగా తాగాలి. స్మోకింగ్, ఆల్కహాల్ వల్ల అసిడిటీ పెరుగుతుంది. కాబట్టి, వీటికి దూరంగా ఉండండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేస్తే జీర్ణక్రియ మెరుగై సమస్య రాదు.

## మట్టితో చేసిన ఈ వస్తువులు బంగారంతో సమానం.. ఇంట్లో ఉంటే లక్ష్మీదేవి ప్రసన్నం కావడం ఖాయం..!



ఇది మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సును నిర్ధారిస్తుందని అంటున్నారు. మట్టి దీపం పంచతత్వానికి చిహ్నం. అందువల్ల మట్టి దీపపు కుందె ఇంట్లో ఉండడం మంచిదని చెబుతున్నారు. అలాగే, ఇంట్లో మట్టి బొమ్మలు ఉండడం కూడా వాస్తు ప్రకారం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఇవి మీ ఇంట్లో సానుకూలత, ప్రశాంతతను కలిగిస్తాయని చెబుతున్నారు. అలాగే ఇవి కూడా తప్పనిసరి అంటున్నారు.

నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు మట్టి పాత్రలు, మట్టి సంబంధిత వస్తువులను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వాస్తు శాస్త్రంలో మట్టితో చేసిన అనేక వస్తువులు చాలా పవిత్రమైనవిగా పరిగణించబడతాయి. వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం మట్టితో చేసిన వస్తువులను ఉపయోగించే ఇంట్లో లక్ష్మీ దేవి ఎల్లప్పుడూ స్థిర నివాసం ఏర్పారచుకుంటుందని విశ్వసిస్తారు. నిషి అదృష్టాన్ని మెరుగుపరచడానికి ఇంట్లో ఎలాంటి మట్టి వస్తువులను ఉంచాలో ఇక్కడ తెలుసుకుందాం.

వాస్తు ప్రకారం..ఇంట్లో మట్టితో చేసిన దేవుళ్ల విగ్రహాలను ఉంచడం కూడా చాలా శుభప్రదంగా భావిస్తారు. మట్టితో చేసిన దేవతా విగ్రహాలను పూజించడం వల్ల ఆ ఇంటికి లక్ష్మీదేవి వస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆదిదేవుడైన గణపతి విగ్రహాన్ని మట్టితో చేసినది ఉండాలని చెబుతున్నారు. అలా చేయడం వల్ల ధనప్రాప్తి కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ఉత్తర దిశలో ఉంచి పూజించడం వల్ల ఇంట్లో అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, ఇంట్లో మట్టి కుండ ఉండటం కూడా శ్రేయస్కరం అంటున్నారు వాస్తు నిపుణులు. పూజా సమయంలో మట్టి కుండలోని నీటిని ఉపయోగించడం మంచిదని ధర్మ గ్రంధాలు చెబుతున్నారు. మట్టి కుండలో నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. మట్టికుండ జీవితానికి ఆనందం, శ్రేయస్సును తెస్తుంది. మట్టి కుండలోని నీటిలో వెండినాణెం వేసి ఉపయోగించడం కూడా ఆరోగ్యానికి, ఐశ్వర్య ప్రాప్తికి కారకంగా మారుతుందని విశ్వసిస్తారు. ఇంటికి తూర్పు దిశలో నీటితో నిండిన కుండను ఉంచడం కూడా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీనివల్ల దేవతల ఆశీస్సులు ఎప్పుడూ మీ ఇంటిపై ఉండేలా చూస్తుంది.

ఇకపోతే, సాయంత్రం వేళల్లో ఇంటి తలుపు దగ్గర, తులసి మొక్క దగ్గర మట్టి దీపం వెలిగించాలని చెబుతున్నారు. ఇది మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సును నిర్ధారిస్తుందని అంటున్నారు. మట్టి దీపం పంచతత్వానికి చిహ్నం. అందువల్ల మట్టి దీపపు కుందె ఇంట్లో ఉండడం మంచిదని చెబుతున్నారు. అలాగే, ఇంట్లో మట్టి బొమ్మలు ఉండడం కూడా వాస్తు ప్రకారం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఇవి మీ ఇంట్లో సానుకూలత, ప్రశాంతతను కలిగిస్తాయని చెబుతున్నారు. చాలా మంది తమ ఇళ్లల్లో మొక్కలు పెంచుతుంటారు. ఇంట్లో పెంచుకునే మొక్కల కోసం అందంగా కనిపించేందుకు గానూ సిరామిక్, ప్లాస్టిక్ కుండీలలో పెంచుతున్నారు. కానీ వాస్తు ప్రకారం మట్టి కుండీలలో మొక్కలు నాటడం మంచిదని చెబుతున్నారు. మట్టి కుండీలలో మొక్కలు పెంచడం వల్ల ఆ ఇంట్లో సిరిసంపదలు పెరుగుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

## భృంగారాజ్ రాస్తే జుట్టు రాలడం తగ్గి అమాంతం పెరుగుతుంది



హెయిర్ కేర్‌లో భాగంగా రకరకాల మూలికల్ని వాడతారు. అందులో భృంగరాజ్ ఒకటి. దీనిని వాడడం వల్ల జుట్టు సమస్యలు తగ్గి పొడవైన జుట్టు మీ సొంతమవుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి జుట్టుని పెరిగేలా చేసేందుకు చాలా మంది రకరకాల మూలికలు, ఔషధాలను వాడతారు. ఇవి చాలా వరకూ రిజల్ట్‌ని ఇస్తాయి. అందులో ఒకటే భృంగరాజ్. నిజం చెప్పాలంటే దీనిని మూలికల రాజు అని కూడా అంటారు. దీనిని అప్లై చేయడం వల్ల చాలా వరకూ జుట్టు చక్కగా పెరుగడమే కాకుండా ఒత్తుగా మారుతుంది. అయితే, అది భృంగరాజ్‌ని సరిగ్గా వాడినప్పుడు మాత్రమే. అందుకోసం ఆయుర్వేద ఎక్స్‌పర్ట్ డాక్టర్ మనీషా మిశ్రా ఓ వీడియోని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇందులో భృంగరాజ్‌ని ఎలా వాడాలో తెలుసుకోండి.

భృంగరాజ్ ఆయిల్‌ని వారానికి 2 నుంచి 3 సార్లు తలకి అప్లై చేయాలి. 30 నిమిషాల నుండి 40 నిమిషాల పాటు ఉండాలి. లేదంటే పగటిపూట అప్లై చేయాలి. దీనిని రాత్రంతా అలానే ఉంచి మరుసటి రోజు మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. రెగ్యులర్‌గా చేస్తే మీకే తేడా తెలుస్తుంది.

ముందుగా భృంగరాజ్ ఆకుల్ని బాగా కడిగి చిన్న ముక్కలుగా కడగాలి. తర్వాత ఎండలో ఎండబెట్టి పొడి చేయండి. ఓ మందంగా ఉండే గిన్నెలో నూనె పోయాలి. మీకు నచ్చిన నూనె పోయాలి. దానిని తక్కువ మంటపై వేడి చేయండి. నూనె వేడయ్యాక భృంగరాజ్ ఆకులు లేదా పొడిని వేసి 20 నుంచి 30 నిమిషాల పాటు మరిగించండి. కాస్తా మరిగిన తర్వాత చల్లారనిచ్చి వడపోసి ఓ కంటెయినర్‌లో పోసి స్టోర్ చేయండి. అంతే జుట్టు సమస్యల్ని దూరం చేసి పొడుగ్గా చేసే ఆయిల్ రెడీ అయినట్లే.

భృంగరాజ్‌ని మిక్సీ పట్టి రసం తీసుకోవాలి. దీనిని తలకి మాస్క్‌లా అప్లై చేయాలి. దీనిని జుట్టుకి అప్లై చేశాక 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి. షాంపూ చేయొద్దు. ఒకవేళ చేయాలనుకున్నా మైల్డ్ షాంపూ వాడండి.

దీనికోసం భృంగరాజ్ ఆకుల్ని పొడిలా చేయాలి. 5 టీ స్పూన్ల పెరుగులో 3 టీ స్పూన్ల భృంగరాజ్ పొడిని కలపాలి. దీనిని జుట్టు కుదుళ్ళకి చివర్లకి అప్లై చేయాలి. అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఉంచాలి. తర్వాత దీనిని క్లీన్ చేసుకోండి.

భృంగరాజ్‌ని వాడడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. భృంగరాజ్‌లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. వీటితో పాటు ఫైటో స్టెరాల్స్ ఉన్నాయి. ఇవి రక్తప్రసరణని పెంచి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ గ్రే హెయిర్ సమస్యని తగ్గిస్తాయి. ఇన్ని లాభాలు ఉన్న భృంగరాజ్‌ని రెగ్యులర్‌గా వాడితే జుట్టు సమస్యలన్నీ తగ్గి చక్కగా పెరుగుతుంది.

## గుమ్మలదొడ్డి అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దు




గోకవరంజూలై 11 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, గుమ్మలదొడ్డి గ్రామ పరిధిలో ఉన్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ లో రెండు నుండి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యానికి పెంచే అనుమతుల విషయంలో ఈనెల 14న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నేపథ్యంలో అస్సాగో విస్తరణకు అనుమతించవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం గోకవరం మండలం, రంప ఎర్రంపాలెంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అసాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దు అంటూ ప్రజలు నినదించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ గతంలో గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో పర్యావరణాన్ని నాశనం చేసే,అసాగో ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజలపై, ఉద్యమకారులపై కేసులు పెట్టి అణిచివేసి, ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పరిశ్రమ నిర్మించారని గుర్తు చేశారు. ఇప్పటికే భూగర్భ జలాలు అంతరించిపోతుంటే, కాలుష్యం పెరిగిపోతావుంటుంటే, ఇప్పుడు కొత్తగా రెండు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యం నుండి మూడు లక్షల లీటర్ల సామర్థ్యం వరకు పెంచడానికి అనుమతులు కోరుతున్న నేపథ్యంలో పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. పైగా ప్రజాభిప్రాయ సేకరణను ఫ్యాక్టరీ ప్రాంగణంలో పెడతామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలోనూ పోలీసుల నిర్బంధంతో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని, ఇప్పుడు కూడా అదే జరిగే అవకాశాలు ఉన్నాయని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణను స్వేచ్ఛగా ఎటువంటి పోలీసుల నిర్బంధం లేకుండా గ్రామంలోనే నిర్వహించాలన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 3లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యం పెంచితే భూగర్భ జలాలు అడుగంటి సంక్షోభం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వకపోవడం కాకుండా ఉన్న పరిశ్రమను కూడా రద్దు చేయాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. ప్రజాభిష్టంమేరకు అస్సాగో ఇథనాల్ పరిశ్రమ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరిం చారు

## రాజమండ్రికి సీఎం. రావడం తో. . ఏర్పాట్లలో అధికారులు



గోకవరంజూలై 11 జి ఎస్ బి వార్త : ఈ నెల 13న ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. కలెక్టర్ కీర్తి చేకూరి వేమగిరి హైవే, హెలిప్యాడ్, సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశించారు.

## రక్తంలో పెరిగిన షుగర్ లెవల్స్‌ని తగ్గించే పండు,

వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. తేమ వాతావరణం కారణంగా అనేక రకాల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు పెరగడం ప్రారంభిస్తాయి. ఇమ్యూనిటీ పవర్ తగ్గి సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. అందుకే ఈ సీజన్‌లో కొన్ని ప్రత్యేక పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ఈ పండ్లు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి. ఈ ప్రత్యేక పండ్లలో పియర్స్ కూడా ఉంది. ఈ పండు పోషకాల నిధి. ఇందులో తగినంత మొత్తంలో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, కాపర్, మాంగనీస్ ఉన్నాయి. ఈ పోషకాలు మిమ్మల్ని రోగాల బారిన పడకుండా రక్షిస్తాయి. ఇక, చాలా మందికి పియర్స్ తెలుగులో ఏమంటారో తెలియదు. దీని ఆరోగ్య ప్రయోజనాలు,

వాపును తగ్గిస్తుంది : శరీరంలో ఇన్ఫ్లమేషన్ స్థాయిలు పెరిగితే.. వాపు వస్తుంది. ఇది శరీరంలోని ఏ భాగాన్ని అయినా ప్రభావితం చేస్తుంది. దీనిని నివారించడానికి, ఆహారంలో పియర్స్ పండును చేర్చుకోవచ్చు. ఇందులో శరీరానికి యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసే ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ కె కూడా తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇవి శరీరం నుంచి మంటను తొలగిస్తాయి.

డయాబెటిస్ రోగులకు మేలు : మధుమేహ రోగులకు పియర్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో తగినంత ఆంథోసైనిన్ ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పియర్ యొక్క గ్లైసెమిక్ సూచిక కూడా తక్కువగా ఉంటుంది. దీనిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి సాధారణంగా ఉంటుంది. రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గించడంలో పియర్ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యానికి మంచిది : పియర్స్ ఫ్రూట్‌లో కరిగే, కరగని ఆహార ఫైబర్ రెండూ ఉంటాయి. కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది. మరోవైపు, కరగని ఫైబర్ జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపర్చడంలో సాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. అందుకే మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఫ్రూట్‌ని తింటే మంచిది.

గుండె ఆరోగ్యం : ఈ పియర్స్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన రక్త ప్రసరణను ప్రోత్సహించడానికి సాయపడుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడానికి కూడా పనిచేస్తుంది. ఈ పండు తొక్కలో క్వెర్సెటిన్ అధిక పరిమాణంలో కనిపిస్తుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.

బరువు తగ్గాలనుకునేవారికి బెస్ట్ : ఈ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఇందులో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు ఈ పండును డైట్‌లో భాగం చేసుకోవచ్చు. ఈ పండు తినడం వల్ల తక్కువ ఆకలిగా అనిపించేలా చేస్తుంది. ఇది ఎక్కువ తినడాన్ని నిరోధిస్తుంది.

ఇతర ప్రయోజనాలు :

– పియర్స్‌లోలభించే ప్రీ–బయోటిక్ ఫైబర్ ఆరోగ్యకరమైన మైక్రోబయోమ్‌ను ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది.

# రాజీమార్గమే రాజమార్గం

## లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన, శాశ్వత పరిష్కారం సాధ్యం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీఎల్ఎస్ఏ ఛైర్మన్ (ఎఫ్ఏసీ), ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వేంకటేశ్వరరావు**




**రాజమహేంద్రవరం, జులై 11 :** ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన రీతిలో కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ అత్యుత్తమ ప్రత్యామ్నాయ వేదిక అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఛైర్మన్ (ఎఫ్ఏసీ), ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వేంకటేశ్వరరావు అన్నారు. లోక్ అదాలత్‌ను ఒక ప్రజా ఉద్యమంలా నిర్వహించడం వల్ల ప్రజల్లో అవగాహనతో పాటు న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు సమిష్టిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం వల్ల ప్రజల్లో లోక్ అదాలత్‌పై నమ్మకం మరింత బలపడుతుందని చెప్పారు. ప్రజల్లో న్యాయపరమైన అంశాలపై పూర్తి అవగాహన లేక చిన్నచిన్న వివాదాలకూ కోర్టులను ఆశ్రయించడం వల్ల కేసులు పేరుకుపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం--1987 అమలులోకి వచ్చిందని, పేదలకు ఉచిత న్యాయసేవలు అందించడం, న్యాయ అవగాహన కల్పించడం, రాజీమార్గంలో వివాదాలను పరిష్కరించడం ఈ చట్టం ప్రధాన లక్ష్యాలని వివరించారు. సాధారణ న్యాయ ప్రక్రియలో ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు కేసులు బదిలీ అవుతూ పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుందని, దీంతో సమయం, ధనం రెండూ వృథా అవుతాయని అన్నారు. అయితే "రాజీమార్గమే రాజమార్గం" అనే స్ఫూర్తితో పనిచేసే లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల అంగీకారంతో ఒకే విడతలో కేసులు పరిష్కారమవుతాయని, ఇందులో గెలుపోటములు ఉండవని, ఇరువర్గాలు సంతృప్తితో ఇంటికి వెళ్తారని తెలిపారు. గత మార్చి నెలలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 14 వేల కేసులు పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. ఈసారి కూడా ప్రజలు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరస్పర రాజీమార్గంలో తమ వివాదాలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 43 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయగా, రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ఆవరణలో 9 బెంచీల ద్వారా వివిధ రకాల కేసులను విచారించి రాజీమార్గంలో పరిష్కరించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ ఛైర్మన్ (ఎఫ్ఏసీ), ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వేంకటేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్.వి. ప్రసాద్, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మార్పు-మరమ్మత్తు పనులకు పైలాన్, రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు**

**అధికారులతో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్**



ఆత్రేయపురం/ధవళేశ్వరం, జూలై 11(జిఎస్ బి వార్త) : ఈ నెల 13 సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. ముఖ్యమంత్రి ధవళేశ్వరం వద్ద సుమారు రూ.150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 17 బ్యారేజ్ గేట్ల పూర్తిస్థాయి మార్పు, మరమ్మత్తు పనులకు పైలాన్ ఆవిష్కరించనున్నారని, అనంతరం ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక గ్రామంలో సుమారు 6 వేల మంది రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నారని కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైదియా దేవి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘస్వరూప్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముఖ్యమంత్రి పర్యటనల నిర్వహణ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌తో కలిసి హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ఇతర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధవళేశ్వరం జలవనరుల శాఖ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి శాఖలవారీగా విధులు, బాధ్యతలను కేటాయించారు. జలవనరుల శాఖ అధికారులు పైలాన్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు.

రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ అధికారులు సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, రెండు అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు రైతుల సమీకరణ, కూర్చునే ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ రైతులకు భోజనం, తాగునీరు, అల్పాహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి సభా ప్రాంగణంలోని అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఆద్యంతం విజయవంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, జలవనరుల శాఖ హెడ్‌వర్క్స్ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీఓ జి.వి.వి. సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి. రాంబాబు, ఆర్ అండ్ బి సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. రాము,సమాచార పౌరసంబంధల శాఖ అధికారి శ్రీనివాస్ జలవనరుల శాఖ ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల నిర్వహణ అత్యంత ఆదర్శంగా నిలవాలి

**పురపాలక శాఖ మంత్రి నారాయణ, పర్యాటక, సాంస్కృతిక - సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి దుర్గేష్**



**రాజమహేంద్రవరం, జులై 11 ( : :** గత గోదావరి పుష్కరాల్లో సుమారు 4 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేయగా, ఒక్క రోజే 68 లక్షల మంది స్నానాలు చేసిన నేపథ్యంలో, ఈసారి 12 రోజుల పుష్కరాల్లో దాదాపు 10 కోట్ల మంది యాత్రికులు గోదావరి తీరం చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆ స్థాయికి తగిన విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించి నిర్మాణాత్మకంగా పనిచేయాలని వారు సూచించారు. స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసీ) కార్యాలయ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, గత పుష్కరాల నిర్వహణలో ఉన్న అనుభవాన్ని సమర్థంగా వినియోగించి ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పుష్కరాల కోసం చేపట్టే పనులు తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా నగరానికి శాశ్వత ఆస్తులుగా నిలిచే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ద్వారా నిధులను సమీకరించి దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ.48 కోట్ల ఆర్ఎంసీ నిధులతో పాటు, ఎల్ఆర్ఎస్ ద్వారా మరో రూ.32 కోట్లు సమీకరించి, అదనంగా రూ.120 కోట్ల గ్రాంట్ పొందేలా చర్యలు చేపడుతున్నామని, తద్వారా సుమారు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టే కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. టీడీఆర్ బాండ్లకు సంబంధించిన సమగ్ర వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పనులను వేగవంతం చేయాలని, అందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని మంత్రి నారాయణ సూచించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో జాతీయ రహదారులు, ప్రధాన రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, మురుగునీటి పారుదల వ్యవస్థ, జంక్షన్‌ల ఆధునీకరణ, శానిటేషన్, విద్యుత్, తాగునీటి వంటి అన్ని అంశాలపై తాజా ప్రభుత్వ ఉత్తర్వులకు (GO) అనుగుణంగా సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పుష్కరాల విజయవంతమైన నిర్వహణకు రాజమహేంద్రవరం నగరంతో పాటు కొవ్వూరు, నిడదవోలు, ధవళేశ్వరం, పరిసర ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి అవసరమన్నారు. ప్రతి వారం పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ జిల్లా పర్యటనకు రావడం వల్ల అభివృద్ధి పనులకు వేగం పెరగడంతో పాటు అదనపు నిధులు లభిస్తున్నాయని తెలిపారు. గతంలో ప్రకటించిన రూ.580 కోట్ల అభివృద్ధి నిధులతో పాటు తాజాగా మరో రూ.60 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. నిడదవోలు పరిధిలోని పెండ్యాల, ముక్కామల, తిపర్రు ఘాట్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంఘాలకు తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే కొవ్వూరు-- రాజానగరం మండలం విజ్జేశ్వరం --నిడదవోలు వరకు 38 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేస్తే పర్యాటక, రవాణా పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

మంత్రి దుర్గేష్ చలోక్తులు: పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ ప్రతి వారం జిల్లాలో పర్యటిస్తే మరిన్ని అభివృద్ధి నిధులు విడుదలయ్యే అవకాశం ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ చలోక్తిగా వ్యాఖ్యానించారు. గతంలో రూ.580 కోట్ల నిధులను ప్రకటించిన అనంతరం తాజాగా మరో రూ.60 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పేర్కొంటూ, ఆయన తరచూ జిల్లాను సందర్శించి అభివృద్ధి పనులకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, శాశ్వత అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్రం నుంచి నిధులు విడుదల కి ముఖ్యమంత్రి ద్వారా లేఖ రాయాలని, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా ఆయా నిధుల సేకరణ కోసం కృషి చేయడం జరుగుతుందనీ తెలియ చేసారు. శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, పుణ్యక్షేత్రం రోడ్డు, గాడాల పుంత రోడ్డు, శ్రీరాంపురం రోడ్డు, పిడింగొయ్యి రోడ్డు అనే నాలుగు ప్రధాన రహదారుల విస్తరణకు సుమారు రూ.88 కోట్లు అవసరమని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యుత్ లో-వోల్టేజ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అవసరమన్నారు. అలాగే సాగునీటి శాఖ, ఆర్అండ్‌బీ శాఖల పనులు, మురుగునీటి పారుదల వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, జంక్షన్‌ల ఆధునీకరణ, శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని కోరారు. ధవళేశ్వరం జనార్ధనస్వామి ఆలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సమయానికి పూర్తి చేసి రాజమహేంద్రవరాన్ని ఆదర్శ పుష్కర నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కే. ఆదిత్య శర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో ప్రతి ఓటరూ స్వయంగా నిర్ధారించుకోవాలి

**ఎస్ఐఆర్‌లో భాగస్వామ్యం ప్రజాస్వామ్య బాధ్యత.. జూలై 14 వరకు ప్రతి గంట కీలకం - జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, జులై 11 :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరూ చురుకుగా పాల్గొని, ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో స్వయంగా నిర్ధారించుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేసి, వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ప్రజల స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఓటరూ బీఎల్‌వోలను కలిసి తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారమ్ ను పూర్తి చేసి తిరిగి అందజేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఖచ్చితంగా, తాజా వివరాలతో ఉండటమే ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు కాకుండా చూడటం, మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను నవీకరించడం, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. జూలై 14తో ప్రత్యేక సవరణ కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో మిగిలిన సమయం అత్యంత కీలకమని, ప్రతి ఓటరూ నిర్లిప్తత వీడి వెంటనే స్పందించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యమే స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాకు బలమని పేర్కొన్నారు. ఇంటి నుంచే ఎస్ఐఆర్ నమోదు అవకాశం బీఎల్‌వోను నేరుగా కలిసే అవకాశం లేని ఓటర్లు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు ECI Voters Portalలో తమ (ఓటరు గుర్తింపు కార్డు) నంబర్ నమోదు చేసి వ్యక్తిగత వివరాలను పరిశీలించడంతో పాటు అవసరమైన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చన్నారు. అలాగే పోర్టల్‌లో అందుబాటులో ఉన్న "దీశీశీని ఖ ఝుశ్రీశ్రీ శీ దీూా" సదుపాయాన్ని వినియోగించి బీఎల్‌వో సహాయాన్ని పొందవచ్చని సూచించారు. ఈ సౌకర్యాన్ని ప్రతి ఓటరూ సద్వినియోగం చేసుకుని జూలై 14లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.